జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 16 సంచిక 16 విశాఖపట్నం | శుక్రవారం 08 సెప్టెంబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.


## రెచ్చిపోతున్న.. భారీగా నకిలీ మందులు సీజ్

# మెడికల్ మాఫియా..




అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ మాఫియా రెచ్చిపోతోంది. మార్కెట్?లో భారీగా డూప్లికేట్ మందులు చలామణిలో ఉన్నాయి. పబ్లిక్ రెగ్యులర్ గా వాడే అన్ని మందుల్లో కల్తీలు వచ్చేసాయి. రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ షాప్స్ ,డ్రగ్ ఏజెన్సీస్,ఫార్మాసిలో డ్రగ్ కంట్రోలర్ తనిఖీల్లో భారీగా ఫెక్ మందుల వ్యవ హారం బయటప డింది. ప్రముఖ బ్రాండ్స్?కు సంబంధించిన చాల మందులను డూప్లికేట్ వి చేసి అమ్మేస్తున్నారు కేటుగాళ్ళు. రెగ్యులర్?గా వాడే కార్డియాక్ ,ఫీవర్ ,అల్సర్ ,బీపీ, షుగర్, గ్యాస్, పెయిన్ లాంటి అన్ని మందులో కల్తీ వచ్చేసాయి. భారీ ఎత్తున డూప్లికేట్ మందులు గుర్తించిన అధికారులు వాటిని సీజ్ చేసారు. ఇందులో పలువురు వ్యాపారులపై కేసులు కూడా నమోదు చేసారు. హైదరాబాద్ నుండి విజయవాడ గుంటూరు ,నెల్లూరు లాంటి మేజర్ సిటీలకు ఈ ఫెక్ మందులు సరఫరా అవుతున్నట్లు గుర్తించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. అనుమానం ఉన్న మందుల శాంపుల్స్ తీసి ల్యాబ్ కు పంపుతున్నారు అధికారులు. ఈ డూప్లికేట్ మందులను తక్కువ ధరకు కొనుగోలు చేసి స్టాండెస్ బ్రాండెడ్ మందులంటూ అమ్మకాలు జరుగుతున్నట్లు గుర్తించారు. రీకాల్ చేయబడిన స్టాక్ అన్ని నమూనాలను విశ్లేషణ కోసం డ్రగ్ కంట్రోల్ లాబొరేటరీకి పంపారు. గతంలో కోడెయిన్ సిరాప్స్ మిస్ యూజ్ అయినా సంగతి అందరికి తెలిసిందే. ఇప్పుడు కూడా నార్కోటిక్ డ్రాగ్ ఉన్న మెడిసిన్స్ ను ఎలాంటి బిల్స్ లేకుండా అమ్మేస్తున్నారు వ్యాపారాలు. విచ్చలవిడిగా లైసెన్స్ లేని మెడికల్ షాప్స్ బిల్ లేని మందులు అమ్మకాలు ,కొనుగోలు జరుగుతున్నట్లు గుర్తించారు. మత్తుకు బానిసైన వారికీ బిల్స్ లేకుండానే డ్రగ్స్ కంటెంట్ ఉన్న మందుల అమ్మేస్తున్నారు. బెజవాడలో కూడా భారీగా నకిలీ మందులు బయటపడ్డాయి. వన్ టౌన్ ,గొల్లపూడిలో డ్రగ్ కంట్రోల్ అధికారుల తనిఖీలు చేశారు. తనిఖీల్లో భారీగా నకిలీ మందులు బయటపడ్డాయి. గొల్లపూడి ,వాసవి ఫార్మా కాంప్లెక్ ,వన్ టౌన్ లో నకిలీ మందులు గుర్తించారు.

తక్కువ ధరకు హైదరాబాద్ నుండి కొనుగోలు చేసి అమ్మకాలు జరుగుతున్నట్లుగా నిర్ధారించారు. లైసెన్స్ లేని వ్యక్తులు వ్యాపారం చేసిన అనధికారికంగా మందులు అమ్మకాలు జరుగుతున్నట్లు గుర్తించారు. ఏ బిల్స్ లేకుండా మందులు కొనుగోలు చేసి వ్యాపారం చేస్తున్నారు హోల్ సెల్ వ్యాపారులు. ఇలా అమ్మకాలు చేస్తున్న కృష్ణ మూర్తి ,నీలి కుమార్ అనే ఇద్దరు వ్యక్తులపై కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

# సెల్ఫీ తీసుకున్న ఆదిత్య ఎల్1..

## మరో ఫొటో అయితే నిజంగా అద్భుతమే..




బెంగళూరు: సూర్యుడి రహస్యాలు ఛేధించేందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇటీవల రోదసిలోకి పంపించిన ఆదిత్య ఎల్1 మిషన్ లక్ష్యం దిశగా దూసుకెళ్తోంది. భూమి నుంచి 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న లాగ్రాంజ్ పాయింట్ దిశగా పయనిస్తోంది. అయితే అందుకు దాదాపు 4 నెలల సుదీర్ఘ ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ప్రయోగించిన తొలి 16 రోజులు భూకక్ష్యల్లోనే చక్కర్లు కొట్టనుంది. ప్రస్తుతం భూకక్ష్యలోనే తిరుగుతున్న ఆదిత్య ఎల్1 అద్భుతమైన ఫొటోలను తీసింది. ఆదిత్య ఎల్1 మిషన్ ఒక అదిరిపోయే సెల్ఫీ తీసుకుంది. ఇందులో ఎల్1 మిషన్ కనిపించింది. ఇక మరో అత్యద్భుతమైన ఖగోళ దృశ్యాన్ని ఆదిత్య ఎల్1 మిషన్ బంధించింది. ఇందులో ఒకే ఫొటోలో భూమి, చంద్రుడు కూడా ఉండడం విశేషం. సెప్టెంబర్ 4న భూమి, చంద్రుడు ఒకే కక్ష్యలో ఉన్న సమయంలో ఈ ఫొటో తీసింది. దీంతో ఒకే ఫ్రేమ్‌లో ఈ రెండూ కనిపించాయి. ఈ ఫొటో ఖగోళ ఔత్సాహికులతోపాటు అందరినీ విశేషంగా ఆకట్టుకుంటోంది. " ఆదిత్య-ఎల్1 మిషన్: చూస్తోంది!. సూర్యుడు-భూమి ఎల్1 పాయింట్ లక్ష్యంగా దూసుకెళ్తున్న ఆదిత్య ఎల్1 ఒక సెల్ఫీ తీసుకుంది. భూమి, చంద్రుడి చిత్రాలు కూడా తీసింది" అంటూ ఇస్రో ఒక వీడియోను షేర్ చేసింది. కాగా ఆదిత్య ఎల్1 మిషన్ శాటిలైట్‌లో మొత్తం 7 పేలోడ్స్ ఉన్నాయి. ఇవి సూర్యుడి పొరలైన ఫొటోస్పియర్, క్రోమోస్పియర్‌తో పాటు వెలుపల ఉండే కరోనాని అధ్యయనం చేస్తాయి. సౌర జ్వాలలు, సౌర రేణువులతో పాటు అక్కడి వాతావరణం గురించి ఇవి శోధించనున్నాయి.

## తెలుగు రాష్ట్రాలకు.. రాబోయే 5 సంవత్సరాలలో..


# 23 కొత్త ఎక్స్‌ప్రెస్‌వేలు, హైవేలు..

ఢిల్లీ: దేశంలో జనాభా విపరీతంగా పెరుగుతూ పోతుంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సమర్ధవంతమైన రవాణా అవసరం కూడా ముఖ్యమైనది కాబట్టి.. దేశంలో కొత్త ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణం ప్రాధాన్యత సంతరించుకుంది. వీటిలో కొన్ని ఎక్స్‌ప్రెస్‌వేలు ఇప్పటికే పని చేస్తున్నాయి. అయితే కొన్ని ఇంకా ప్రణాళి,నిర్మాణ దశలో ఉన్నాయి. భారతదేశంలో రాబోయే ఈ ఎక్స్‌ప్రెస్‌వేలు కొత్త ఉద్యోగాలను సృష్టించడం ద్వారా ఆర్థిక వ్యవస్థను పెంచడానికి కూడా సహాయపడతాయి. ప్రధాన, చిన్న నగరాలు, పట్టణాలు, గ్రామాలను కలిపే రహదారుల సంఖ్య పరంగా భారతదేశ రహదారి నెట్‌వర్క్ ప్రపంచంలో రెండవ అతిపెద్దది.



దేశంలోని రవాణా వ్యవస్థలో ఎక్స్‌ప్రెస్‌వేల ప్రాముఖ్యతను అతిగా చెప్పలేము, ఎందుకంటే భారతదేశంలోని ప్రజల సంఖ్య ప్రస్తుత సంఖ్యను మించిపోతుందని భావిస్తున్నారు. అందువల్ల మెరుగైన మౌలిక సదుపాయాల ఆవశ్యకత తప్పనిసరి. అందుకే,.. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా 23 కొత్త హైవేల కోసం ప్రణాళికను సిద్ధం చేసింది. ఇందులో ఎక్స్‌ప్రెస్‌వేలు, ఎకనామిక్ కారిడార్‌ల నెట్‌వర్క్‌తో సహా మార్చి 2025 నాటికి సిద్ధంగా ఉంటుంది. ఢిల్లీ-ముంబై, అహ్మదాబాద్-ధోలేరా, నాలుగు ఎక్స్‌ప్రెస్ వేలు అమృత్‌సర్-జామ్‌నగర్ మార్చి 2023 నాటికి పూర్తి కావాల్సి ఉంది. మార్చి 2024 నాటికి మరో తొమ్మిది సిద్ధంగా ఉంటాయి. మార్చి 2025 నాటికి మరో తొమ్మిది గ్రీన్‌ఫీల్డ్ హైవేలు పూర్తవుతాయని NHAI రూపొందించిన స్టేటస్ రిపోర్ట్ చూపిస్తుంది. ఈ ఎక్స్‌ప్రెస్‌వేల మొత్తం పొడవు దాదాపు 7,800 కి.మీ. కాగా, రాబోయే ఐదేళ్లలో దాదాపు రూ. 3.3 లక్షల కోట్ల వ్యయంతో ఈ హైవేల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ఎక్స్‌ప్రెస్‌వేల నెట్‌వర్క్ సూరత్, షోలాపూర్, లక్నో, వైజాగ్, చెన్నై, బెంగళూరు, విజ్యవాడ, రాయ్‌పూర్, కోట, ఖరగ్‌పూర్ మరియు సిలిగురిలను కలుపుతూ దేశవ్యాప్తంగా విస్తరించి ఉంది. 2023, 2024 డెడ్‌లైన్‌తో కూడిన ప్రాజెక్టులను వచ్చే ఏడాదికి బిడ్ వేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# టెక్నాలజీ ద్వారా మీ జీవితాల్లో వెలుగులు తీసుకొస్తా: చంద్రబాబు



గుత్తి: సైకో జగన్‌కు పోలీసులు, ధన బలం ఉండొచ్చు.. ఆ బలం కంటే మిన్నగా ప్రజాబలం తన సొంతమని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లా గుత్తిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు తెదేపా శ్రేణులు, ప్రజలు భారీగా తరలివచ్చారు.. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. పోరాటం తన కోసం కాదని, రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసమేనన్నారు. చేయి చేయి కలుపుదాం.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. " ఒక్క ఛాన్స్ అని మోసపోయాం.. అరాచక పాలన పోవాలి. ఇచ్చేది పది రూపాయలు.. దోచేది వంద రూపాయలు. ఇసుక ధరలపై ప్రశ్నిస్తే అరెస్టు చేసి జైలులో పెడుతున్నారు. ప్రజలు మాట్లాడే స్వేచ్ఛను కూడా హరించారు. యువగళం ప్రజాగళం.. ప్రజా ఉద్యమంగా మారింది. యువగళం వాలంటీర్లపై పోలీసులు తప్పుడు కేసులు పెడుతున్నారు. అయినా, వెనక్కి తగ్గేది లేదు.. పోరాటం కొనసాగిస్తాం. వ్యాపార కేంద్రమైన గుంతకల్లు పూర్వవైభవం కోల్పోయింది. గుత్తి చెరువుకు నీళ్లు కూడా ఇవ్వలేకపోయారు. తెదేపా హయాంలో హంద్రీనీవా జలాలు తీసుకువచ్చాం. గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మించి కియా పరిశ్రమ తెచ్చాం. పరిశ్రమ ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు వచ్చాయి. సంపద సృష్టించే బాధ్యత.. పంచే బాధ్యత నాది. టెక్నాలజీ ద్వారా మీ జీవితాల్లో వెలుగు తీసుకొస్తా. ఇదే 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ" అని చంద్రబాబు వివరించారు..

# నేడు భారత్‌కు జో బైడెన్..

న్యూఢిల్లీ : భారత్ వేదికగా జరగనున్న జీ20 సమ్మిట్‌కు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో జో బైడెన్ శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో ఢిల్లీకి చేరుకోనున్నారు. దీంతో ఢిల్లీ పోలీసులు మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. అమెరికా అధ్యక్షుడు ది బీస్ట్ కారులో ప్రయాణించనున్నారు. ఈ కారు బోయింగ్ సీ-17 విమానంలో యూఎస్ నుంచి ఢిల్లికి చేరుకోనుంది. ఇక బైడెన్‌కు స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్(ఎస్‌పీజీ), పారా మిలటరీ దళాలు, సీక్రెట్ సర్వీస్ ఏజెంట్స్ భద్రత నిర్వహించనున్నారు. జీ20 సమ్మిట్‌కు వచ్చే జో బైడెన్ ఢిల్లీలోని ఐటీసీ మౌర్య షెర్టాన్ హోటల్‌లో బస చేయనున్నారు. దీంతో హోటల్‌ను భద్రతా బలగాలు తమ ఆధీనంలోకి తీసుకుని, క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ హోటల్‌లోని 14వ అంతస్తులో బైడెన్ బస చేయనున్నారు. బైడెన్ ఉన్నంత వరకు ఆ హోటల్ వద్ద నిత్యం తనిఖీలు నిర్వహించనున్నారు. 14వ అంతస్తును సందర్శించే వారికి ప్రత్యేక పాసులు జారీ చేయనున్నారు. బైడెన్ కోసం ప్రత్యేక లిఫ్ట్ కూడా ఏర్పాటు చేశారు.




Ph : 040-23233989

SNEHA MACS Ltd.

"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."

E-mail : info.hyd@snehamacsltd.com Visit us : www.snehamacsltd.com

బహుజన ఆర్థికాభివృద్ధితోనే కులరహిత సమాజం ఏర్పడుతుంది. - డా॥ బి. ఆర్. అంబేడ్కర్.

బహుజన బ్యాంకు నిర్మాణం కోసం

రండి.... కదలి రండి.....!

సభ్యులకు విజ్ఞప్తి

బ్యాంకులు బహుజనులకు అప్పులు సరిగా ఇవ్వట్లేదు అనేది బహిరంగ రహస్యం.

ఇప్పటికే 30 వేల కుటుంబాలకు ఆర్థిక పరమైన సేవలను అందించింది.

లక్షలాది పేద బహుజనులను అధిక వడ్డీల నుండి విముక్తుల్ని చేయడానికి

బహుజన బ్యాంకు నిర్మాణ క్రమంలో మీరు సభ్యులుగా చేరండి.

స్నేహ పెన్షన్ స్కీమ్‌లో చేరండి

సంవత్సరానికి 11% వడ్డీ చొప్పున

ఒక లక్ష డిపాజిట్ పై రూ. 11,000/- పొందండి.

నెలవారి వడ్డీ కూడా పొందే సౌకర్యం.

బహుజన బ్యాంకు నిర్మాణంలో భాగస్వామ్యంకై

రండి... కదలిరండి...!

జై ఫూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Sn. డా॥ కె. శివ భాగ్యారావు బహుజన IRS - vrs

ఫౌండర్ & ఛైర్మన్

సంప్రదించండి

హైదరాబాద్ 7660027682 7842106355 | పొన్నూరు 998991763 | విజయవాడ 9000621111 | తిరుపతి 94400 77239 | విశాఖపట్నం 0891-2791205 7660027696

## ఇంటింటి ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమంలో కమిషనర్ జయరాం



నందిగామ ప్రజాపాలన ప్రతినిధి: పట్టణ పరిధిలో ఇంటింటి ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమాన్ని AERO అయినటువంటి మునిసిపల్ కమిషనర్ జయరాం పర్యటించారు. పోలింగ్ స్టేషన్ 80,105 పరిధిలో ఫారం-7 అప్లికేషన్ లను డోర్ టు డోర్ తనిఖీ చేయడమైనది. ఫారం-7 లో నమోదు చేసిన డెత్, పెర్మినేంట్ మైగ్రేషన్ మొదలగునవి ఓటర్ల జాబితాలను పరిశీలించారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు నిమిత్తం అందిన దరఖాస్తులను పరిష్కరించడంలో సక్రమమైన రికార్డులను ఫైల్ చేసుకోవాలని బూత్ లెవెల్ స్థాయి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో బూత్ లెవెల్ స్థాయి అధికారులు పాలుగోన్నారు.

## నవజాత శిశువు ప్రాణాలు కాపాడిన టెక్కలి 108 సిబ్బంది



టెక్కలి ప్రజాపాలన ప్రతినిధి: 108 సిబ్బంది నవజాత శిశువు ప్రాణాలను కాపాడారు. వివరాల్లోకెళ్తే కోటబొమ్మాళి ప్రభుత్వాసుపత్రిలో నిండు గర్భిణీ పురిటి నొప్పులతో బాధపడుతుందని, శ్రీకాకుళం తీసుకువెళ్లాలని టెక్కలి 108 సిబ్బంది కి కాల్ వచ్చింది. 108 చేరుకొనే సరికి గర్భిణీ ఆసుపత్రి లో ఆడ శిశువు ను ప్రసవించింది. ఐతే ఆ శిశువులో ఎటువంటి చలనం, ఏడుపు, నాడి అనేవి లేకుండా అచేతనంగా వున్నాది. అందరూ ఆందోళనకు గురై కంగారుపడ్డారు. 108 సిబ్బంది హాస్పిటల్ స్టాఫ్ సహకారం తో సి.పి.ఆర్ చేసి బేబీలో కదలికలు తెప్పించి, వెంటనే ఆ బేబీని 108 లో ఎక్కించి బి.వి.యమ్ ద్వారా ఆక్సిజన్ అందిస్తూ, బంధువుల కోరిక మేరకు రాగోలు జేమ్స్ హాస్పిటల్ లో చేర్చడం జరిగింది. అక్కడ ఉన్న బంధువులు, గ్రామస్తులు,మరియు కోటబొమ్మాళి సి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ సంధ్యారాణి గారు 108 సిబ్బంది ఈ యమ్ టి పి సింహాచలం, పైలట్ జె శశి ని కొనియాడుతూ అభినందించారు.

## రాజమహేంద్రవరం పార్లమెంట్ ముస్లిం మైనారిటీ, నూర్ బాషా ముస్లిం సాధికార కమిటీ సభ్యులతో ఆత్మీయ సమావేశానికి ఆహ్వానం



అనపర్తి ప్రజాపాలన ప్రతినిధి: మండలం రామవరం లో తెలుగుదేశం పార్టీ తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం పార్లమెంట్ ముస్లిం మైనారిటీ, నూర్ బాషా ముస్లిం సాధికార కమిటీ సభ్యులతో సెప్టెంబర్ 11వ తారీఖున జరిగే ఆత్మీయ సమావేశానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆహ్వానించిన ముస్లిం మైనారిటీ, నూర్ బాషా సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు. ఈ కార్యక్రమంలో నూర్ బాషా ముస్లిం సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ షేక్ సుభాన్,ముస్లిం మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ దరియ,రాజమహేంద్రవరం పార్లమెంట్ ముస్లిం మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఉమ్మర్ పాల్గోన్నారు.

## వినాయక చవితి ప్రశాంతంగా జరుపుకోవాలి: రాజంపేట ఆర్డీవో రామకృష్ణారెడ్డి



రాజంపేట:ప్రజాపాలన ప్రతినిధి: రాజంపేట వ్యాప్తంగా వినాయక చవితి ప్రశాంతంగా జరుపుకోవాలని రాజంపేట ఆర్డీవో రామకృష్ణారెడ్డి కోరారు. రాజంపేట ఆర్డీవో కార్యాలయంలో గురువారం వినాయక చవితి పై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డియస్పీ చైతన్య, మునిసిపల్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, రాజంపేట తాసీల్ధార్ సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.మట్టి విగ్రహాలు పెట్టాలని, తగిన ఎత్తులో ఉండాలని కోరారు.నిమజ్జనం లో పిల్లలను పంప వద్దని, మద్యం సేవించ వద్దని సూచించారు.మండపాల వద్ద విద్యుత్ దీపాల అలంకరణ లో జాగ్రత్త వహించాలని కోరారు. యువ కులు బైక్ లపై ట్రిబుల్ రైడింగ్ చేయవద్దని ఆయన కోరారు.అందరకీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఐక్యంగా మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి




అమరావతి ప్రజాపాలన ప్రతినిధి: కేంద్రం లోని బీజేపీ నరేంద్రమోదీ ప్రభు త్వం అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడే శక్తులు ముందు కు రావా లని సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన కేంద్ర కమిటి కార్యదర్శి, ఇఫ్టూ జాతీయ నేత కదిరికోట జేమ్స్ ప్రథమవర్ధంతి సభలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలకు చెందిన సభికులను ఉద్దేశించి పిలుపునిచ్చారు. సిపిఐ (ఎం.ఎల్) ప్రతిఘటన కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మిగనూరు, సాగునూరు రోడ్డులో గల మంగళ హనుమంతు, జేమ్స్ భవనం(పార్టీ కేంద్ర కార్యాల యంలో జరిగిన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం కర్నూలు జిల్లా కార్యదర్శి సభా ధ్యక్షులుగా బి.ఏసేపు వ్యవహరిం చారు. జేమ్స్ సతీమణి కె.దానమ్మ, సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి, సిపిఐ(ఎం.ఎల్) ఆర్.ఐ. సెంట్రల్ కమిటీ మెంబర్ గద్దం సదానందం, సిపిఐ(ఎం.ఎల్) భహుజన ప్రజారాజ్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి అనిశెట్టి రాము, సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ సత్తెన్న, బాలరాజు, బీ.సి.సంఘం గణేష్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నర్సన్న, నవ్యాంధ్ర ప్రదేశ్ జిల్లా అధ్యక్షుడు అమరేష్, అడ్వకేట్ చార్లెన్, వీఓడభ్ల్యూ(విముక్తి) ఎం.పుణ్యవతి, ఇఫ్టూ రాష్ట్ర కార్యదర్శి కె.నర్సన్న, జిల్లా కన్వీనర్ కెఎండీ అనీఫ్, హైదరాబాద్ కన్వీనర్ బడీగే వెంకటేష్, చేనేత సంఘం నీలకంఠ, పి.డి.ఎస్.యు.(ప్రభంజనం)కన్వీనర్ ఎం.ప్రకాష్, ఆంధ్ర,తెలంగాణ రాష్ట్ర కార్యదర్శులు కొలిమి ప్రసాద్, ఎస్.కె. సైదులు, సీనియర్ కార్మికోద్యమ నేత నేతప్ప, పివైఎల్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ బానోత్ సంతోష్ నాయక్, కర్నూలు జిల్లా కన్వీనర్ కె. చిన్ని ప్రసాద్, అరుణోదయ పి.సంపత్, ప్రజా కవి, కళాకారుడు రాంచంద్రన్న, విప్లవ అభిమానులు లక్ష్మణ్ తధితరులు పాల్గొని ప్రసంగిస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి కుమారుడు, రాష్ట్ర మంత్రి ఉదయనిధినిపై అయోధ్య పీఠాధిపతి స్వామి పరమాహంస చేసిన హత్యా బెదిరింపులు చర్యలను ముక్త ఖంఠంతో ఖండించారు. భావ ప్రకటన స్వేచ్ఛపై మనువాద సిద్ధాంత కాషాయ సంఘ్ పరివార్ శక్తులు లౌకిక ప్రజాస్వామిక వాదులపై జరుపుతున్న అన్నిరకాల హత్యలను, మణిపూర్, హర్యానా తదితర ఆదివాసి ప్రాంతాల్లో మతతత్వ విద్వేష రాజకీయ సామూహిక అత్యాచారాలను తీవ్రంగా ఖండించాలని కోరారు. సభ ప్రారంభంలో జేమ్స్ చిత్రపటానికి పూలమాలలతో ఆవిష్కరించి, సంతాప సూచికంగా రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనమైన విప్లవ నివాళులు అర్పించారు. చివరలో కామ్రేడ్ జేమ్స్ ఆశయసిద్ధ కొరకు పోరాడుతామని సభికులు ప్రతిన బూనారు.

## మట్లె వారి వివాహ వేడుకల్లో ఉగ్ర, ఇరిగినేని, పువ్వాడి, దారపనేని, గుర్రం



కనిగిరి: ,ప్రజాపాలన ప్రతినిధి: కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం మోపాడు బంగ్లా వాస్తవ్యులు మట్లే చిన్న హజరత్తయ్య, శ్రీమతి రత్తమ్మ దంపతుల కుమారుడు రాహుల్ యాదవ్, బోడవాడ గ్రామ వాస్తవ్యులు దొడ్డ యలమంద శ్రీమతి నారాయణమ్మ దంపతుల కుమార్తె మానసల వివాహ వేడుకలు బుధవారం రాత్రి అమరావతి 11 గంటల 10 నిమిషాలకు రోహిణి నక్షత్ర యుక్త వృషభ లగ్న పుష్కరాంశం నందు వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఇరిగినేని రవీంద్రబాబు, పామూరు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ , గుర్రం వెంకటేశ్వర్లు పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. పామూరు మాజీ జెడ్పిటిసి మోరుబోయిన హుస్సేన్ రావు దంపతులు, చిన్న హుస్సేన్ రావు దంపతులు, నరసింహా రావు దంపతులు, గిడ్డయ్య యాదవ్ దంపతులు, గంగరాజు యాదవ్ దంపతులు, మోహన్ రావు దంపతులు, జాజుల కొండలరావు దంపతులు, బైరుబోయిన మహేష్ దంపతులు, మోరు బోయిన చలపతి దంపతులు, దారపనేని సుబ్బారావు, యర సింగ్ రాయుడు, పచ్చావా బాబు, తెలజల ప్రసాద్, పోకనాయుడు, చెనికల మాలకొండయ్య (వెంగమాంబ ఆటో ఫైనాన్స్ ఒంగోలు) చావా సుబ్బారావు రమణారెడ్డి, మిరియం సుబ్బరాయుడు (ఎమ్మెస్సార్ చౌదరి) రాయవరపు మల్లికార్జున చౌదరి హెచ్ఎం పాడు టిడిపి పార్టీ మాజీ మండల అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, ఖాజా రహమతుల్లా,(ఫిష్) పామూరు టిడిపి టౌన్ అధ్యక్షుడు ఖాజా రహమతుల్లా, గుదే నాగేశ్వరరావు, పిన్ని బోయిన ఓబుల్ రాజు, సమస్త మట్లే వారి పరివారం, సమస్త మోరు బోయిన వారి పరివారం హాజరై కళ్యాణ వేడుకల్ని ఘనంగా జరిపి వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

## సర్వమత సౌభ్రాతత్వం కోసం మట్టి సేకరణ: కొండిశెట్టి వెంకట రమణయ్య



కనిగిరి:ప్రజాపాలన ప్రతినిధి: బీజేపీ జాతీయ అధ్యక్షులు శ్రీ జగత్ ప్రకాశ్ నడ్డా మరియు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి పురందేశ్వరి ఆదేశము మేరకు ఆజాదికా అమృతోత్సవం కార్యక్రమములోభాగముగా గురువారము కనిగిరి నియోజకవర్గం పామూరు గ్రామం లోని శ్రీ మదన వేణుగోపాల స్వామి దేవస్థానం దగ్గర నాభూమి-నాదేశం కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వారు ఒక కలశం తీసుకుని వెళ్లి ప్రతి స్థానిక ప్రజల వద్ద ఇంటి నుంచి కొంచెం మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఏక్ భారత శ్రేష్టభారత్ కార్యక్రమంలో భాగంగా గురువారము మీ గ్రామంలో ప్రతి ఇంటి నుంచి సేకరిస్తున్నాం ఇదేవిధంగా దేశంలోని అన్ని గ్రామాల నుంచి ఈ విధంగా మట్టిని సేకరించి ఈ మట్టి మొత్తాన్ని దేశ రాజధాని ఢిల్లీలో ఒకచోట ఉంచి అమృత్వనం పేరుతో అక్కడ మొక్కలు నాటి ఒక వనాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇలా స్వీకరించిన మట్టిని మన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోడీ ఢిల్లీలో నిర్మిచనున్న అమృతవనమునకు తరలించెదరు. భారత దేశంలో ప్రతి ఒక్క ఇంటి యొక్క భాగస్వామ్యం అక్కడ ఉంటుంది. తద్వారా కులం మతం ప్రాంతం అనే భేదాలు లేకుండా మనందరం ఒకటి అనే భావం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని కొండిశెట్టి వెంకటరమణయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య ,మండల బిజెపి అధ్యక్షుడు జాజం చిన్న సుబ్బయ్య, మండల యువ మోర్చా అధ్యక్షులు పాడే అరవింద్, కొత్తూరు హరగోపాల్, స్థానిక బిజెపి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మేడా పెద్దబాబు



రాజంపేట/నందలూరు:ప్రజాపాలన ప్రతినిధి: అన్నమయ్య జిల్లా నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ అరవ పల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ కళ్యాణమహోత్సవము కు ఆలయ కమిటీ మెంబర్స్, గ్రామస్తులు, యూత్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజంపేట యువ నాయకుడు విజయ శేఖర్ రెడ్డి (మేడా పెద్దబాబు) ఆయనను నందలూరు బస్టాండ్ కూడలి లో నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు యూత్ జననీరాజనం మధ్య ఆయనకు స్వాగతం పలికారు అనంతరం అక్కడి నుంచి ఊరేగింపుగా నడుచుకుంటూ వెళ్లారు ఆయనకు దారి పొడవునా నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, యూత్ ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు స్వాగతం పలుకుతూ డప్పు వాయిదాలతో, బాణాసంచా పేలుస్తూ జన నీరాజనం పలికారు అనంతరం శ్రీ శ్రీ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రజలందరూ సుఖసంతోషాలతో అర్య ఆరోగ్యాలతో రైతులు పచ్చని పంటలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. అనంతరం శ్రీ కృష్ణ గుడి కమిటీ సభ్యులు పెద్దలు గజమాలతో ఘనంగా సత్కరించి శాలువతో సన్మానించారు. మేడా పెద్ద బాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గొప్ప అన్న ప్రసాద్ కార్యక్రమాన్ని టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నందలూరు మండల ప్రజలు నాకు ఇచ్చిన ఆదరణ అభిమానం స్వాగతం ఎప్పటికీ మరువలేనిది మరువలేనివి అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమంలో పాల్గొని ఆయన చేతుల మీద లక్కీ డ్రామా తీసి బహుమతులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, యాదవ్ సంఘం నాయకులు మండల సీనియర్ నాయకులు,కార్యకర్తలు, చుట్టుపక్కల గ్రామ ప్రజలు,అభిమానులు, యూత్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్దంటి ఉజ్వల సాయి కి కళాంజలి బిరుదు ప్రధానం




ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ సెంట్రల్ చిరంజీవి ఉద్దంటి ఉజ్వల సాయి కి కళాంజరి బిరుదు ప్రదానం. మహతి ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా బృందావన చంద్రోదయం శ్రీకృష్ణుని సంగీతం నిత్య నీరాజనం కార్యక్రమం హైదరాబాద్ శ్రీ త్యాగరాయ గానసభ నందు చిరంజీవి ఉద్దంటి ఉజ్వల సాయి కి కళాంజలి బిరుదు విధానం చేసినారు ఆమె విజయవాడ శ్రీ నటరాజ నాట్యమండలి శ్రీమతి సాయి చంద్రిక ఆధ్వర్యంలో శిక్షణ పొందుతూ ఉంది చిరంజీవి ఉద్దంటి ఉజ్జల సాయి ఇప్పటివరకు కేదార్నాథ్, బద్రీనాథ్, తిరుపతి, శ్రీశైలం, షిరిడి, ద్వారకాతిరుమల, చిదంబరం, రామేశ్వరం,అనేక దేవస్థానాలలో ముఖ్య ప్రదర్శనలు చేసినది

## ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు: మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి: ప్రజాపాలన ప్రతినిధి: కనిగిరి పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. గురువారం పట్టణంలోని దొరువు వద్ద సాగర్ జలాల సరఫరాను మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావుతో కలిసి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ బుధవారం కొన్ని సాంకేతిక కారణాల వల్ల పట్టణ ప్రజలకు సాగర్ జలాల సరఫరా నిలిచిపోయిందని ,దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అధికారులతో, గుతేదారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్నారని అన్నారు. అందులో భాగంగానే ప్రజలకు ఎటువంటి తాగునీటి సమస్యలు తలెత్తకుండా గురువారం పునుగోడు నుండి ప్రత్యామ్నాయంగా పైప్ లైన్ల ద్వారా సాగర్ జలాలను కనిగిరికి రప్పించి ప్రజలకు తాగునీటి సరఫరాను పునరుద్ధరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కోటేశ్వరరావు, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గమ్మ సేవలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా చైర్మన్ కర్నాటి

ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర



పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు ఆర్.కె.రోజ. శ్రీ అమ్మవారి దర్శనార్థము ఆలయమునకు విచ్చేయగా ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండితులు వీరికి వేదాశీర్వచనం చేయగా ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్. మరియు కార్యనిర్వాహణాధికారి అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రంను వీరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కార్యనిర్వాహణాధికారి పి గురుప్రసాద్ , ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు చింకా శ్రీనివాస రావు, నంబూరి రవి, చింతా సింహాచలం గార్లు పాల్గొన్నారు.

## గంభీరం లో కృష్ణాష్టమి వేడుకలు ముఖ్యఅతిథిగా హాజరైన అవంతి శ్రీనివాస్



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 6 : విశాఖ జిల్లా ఆనందపురం మండలం గంభీరం పంచాయతీ లో ఈ రోజు అనగా గురువారం అక్షయపాత్ర వారు నిర్యహించిన కృష్ణాష్టమి వేడుకల్లో పాలుగోన్న మాజీ మంత్రివర్యులు బీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసురావు, బీమిలి ఇంచార్జ్ ముత్తం శెట్టి మహేష్, య పీ పీ మజ్జి వెంకటరావు , సీనియర్ నాయకులు కోరాడ అప్పలస్వామి నాయుడు , వైస్ యం పీ పీ బొట్ట రామకృష్ణ , ఎక్స్ వైస్ యంపీపీ ఉప్పాడ సూరిరెడ్డి , మాజీ సర్పంచ్ బోయి వెంకటరమణ , తర్లువాడ సర్పంచ్ %దీ=దీ% నాయుడు , వివిధ పంచాయతీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, కార్యకర్తలు నాయకులు పాలుగోన్నారు

## వరి పంటసాగులో మెలుకువలు పాటించండి



చిత్తూరు జిల్లా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం (ప్రజాపాలన ) మండల పరిధిలోని డిఎం పురం ఆర్బికే పరిధిలో గల కేఎం పురం గ్రామం నందు ఖరీఫ్ 2023 సీజన్ కు గాను వ్యవసాయ అధికారి పొలంబడి కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిని హేమలత నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వరి పొలంలో రైతులకు అవగాహన కల్పిస్తూ పొలం పరిసరాల విశ్లేషణ పొలంబడి కార్యక్రమానికి గుండెకాయ వంటిది అని అన్నారు. దీని ఏ విధంగా చేయాలి దాని తర్వాత శత్రుమిత్ర పురుగులు ఏ నిష్పత్తులు ఉన్నాయో తెలుసుకోవచ్చు అని తెలిపారు. శత్రు పురుగుల కన్నా మిత్ర పురుగులు ఎక్కువగా ఉంటే ఎటువంటి సస్యరక్షణ చర్యలు అవసరం లేదని పొలంబడి రైతులకు వివరించారు. పంట ఆకు ముడత ,రెక్క పురుగు ,సుడిదోమ లాంటి శత్రు పురుగుల ఉధృతిని గమనించి సస్యరక్షణ చర్యలు చేపట్టవచ్చు అని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఏఈఓ లు హేమాద్రి, గాయత్రి, ఆర్బికే సిబ్బంది మునికృష్ణ, కుసుమ, ప్రసన్న ,పొలంబడి రైతులు నటరాజ రెడ్డి, సోమశేఖర్, భూపాల్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో పార్స్ ఆధ్వర్యంలో వస్తున్న నూతన రాజకీయ పార్టీకి

# కోర్ కమిటీ, స్టీరింగ్ కమిటీ సభ్యుల ఎంపిక...





విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి): బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో బీసీ ముఖ్యమంత్రి అనే ముఖ్య నినాదంతో త్వరలో ఏర్పాటు చేయబోతున్న కొత్త రాజకీయ పార్టీకి కోర్ కమిటీలోకి, స్టీరింగ్ కమిటీలోకి వీలైనన్ని ఎక్కువ వెనుకబడిన తరగతుల,బహుజన కులాల నుండి సభ్యులను ఎన్నుకొనే నిమిత్తం చర్చించడానికి విజయవాడ మాస్టర్ కి టీవీ ఆఫీసు లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్స్ నేషనల్ కన్వీనర్ కటికల శివ భాగ్యారావు ఐఆర్ఎస్, విఆర్ఎస్ పాల్గొన్నారు. ఈ సమావేశం లో ఇప్పటికే నామినేట్ అయిన కోర్ కమిటీ సభ్యుల అభిప్రాయాలను తీసుకొని కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ కులాల ఉప కులాలకు సంబంధించి నాయకులను పార్టీ నిర్మాణంలో ముఖ్య భూమిక పోషించేలా మన రాష్ట్ర జనాభాలో ఎక్కువ శాతం ఉన్న వెనుకబడిన కులాలకు, మైనారిటీ కులాలకు చెందిన, దళిత గిరిజన కులాలకు చెందిన ఔత్సాహికులను పరిగణలోకి తీసుకోవాలని, వయస్సు, గత అనుభవాలు కూడా పరిగణలోకి తీసుకోవాలని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో గత రెండు మాక్ అసెంబ్లీ లలో చర్చకు వచ్చిన అంశాలకు ప్రాధాన్యం ఇచ్చేలా అన్ని కులాలు వరిగణనలోకి తీసుకుని అత్యధికులను 60 సంవత్సరాలు పైబడిన వారిని కోర్ కమిటీ సభ్యులుగా మరియు 40 సంవత్సరాలు పైబడిన వారిని స్టీరింగ్ కమిటీ సభ్యులుగా తీసుకోవాలని నిర్ణయించడం జరిగింది. వీలైనంతవరకు ఒక వారం రోజుల్లో ఎన్నుకుంటామని ఈ సమావేశంలో తెలియజేశారు.

# పార్స్ ఆధ్వర్యంలో రాబోయే కొత్త రాజకీయ పార్టీకి

## అమలాపురం నుండి పమ్మి రత్నరాజు



విజయవాడ7 సెప్టెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి యొక్క ఆశయాలను సాధించడానికి ఏర్పాటు చేయబోయే కొత్త రాజకీయ పార్టీకి పమ్మి రత్నరాజు ని అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గం పార్టీ ప్రెసిడెంట్ గా నియమిస్తూ నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన, ఐఆర్ఎస్, విఆర్ఎస్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన పమ్మి రత్నరాజు కి శుభాకాంక్షలు తెలిపారు. స్టీరింగ్ కమిటీ, స్టేట్ కమిటీ, స్టేట్ కన్వీనర్, అబ్జర్వర్స్ , స్టేట్ ట్రెజరర్ మరియు అన్ని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పమ్మి రత్నరాజు కి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు

## రాయచోటి నుండి షేక్ అస్లం



విజయవాడ7 సెప్టెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి యొక్క ఆశయాలను సాధించడానికి ఏర్పాటు చేయబోయే కొత్త రాజకీయ పార్టీకి పీ. షౌకత్ అలీ ని రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడిగా రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు ఏ బలరాం నియమించారు. ఈ సందర్భంగా నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన షేక్ అస్లం కి శుభాకాంక్షలు తెలిపారు. స్టీరింగ్ కమిటీ, స్టేట్ కమిటీ, స్టేట్ కన్వీనర్, అబ్జర్వర్స్ , స్టేట్ ట్రెజరర్ మరియు అన్ని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా షేక్ అస్లం కి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పీలేరు నుండి పీ. షౌకత్ అలీ



విజయవాడ7 సెప్టెం బర్ ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి యొక్క ఆశయాలను సాధించడానికి ఏర్పాటు చేయబోయే కొత్త రాజకీయ పార్టీకి పీ. షౌకత్ అలీ ని పీలేరు అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడిగా రాజంపేట పార్లమెంట్ నియో జకవర్గ అధ్యక్షులు ఏ బలరాం నియ మించారు. ఈ సందర్భంగా నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన పీ. షౌకత్ అలీ కి శుభాకాంక్షలు తెలిపారు. స్టీరింగ్ కమిటీ, స్టేట్ కమిటీ, స్టేట్ కన్వీనర్, అబ్జర్వర్స్ , స్టేట్ ట్రెజరర్ మరియు అన్ని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పీ. షౌకత్ అలీ కి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సనాతన ధర్మం అంటే ఏమిటి?

మిత్రులారా!

సనాతన ధర్మం అంటే ఏమిటి? దాని గురించి వైదిక పండితులు, ప్రవచన కారులు నిరంతరం చాలా గొప్పగా ప్రచారం చేస్తుంటారు. ఈ వైదిక సనాతన ధర్మం గురించి ఈనాడు అభివృద్ధి చెందిన దేశాలు తెలుసుకుని చాలా ఆశ్చర్య పోతున్నాయని, ఇది చాలా గొప్ప సంస్కృతి యని, ఇంత గొప్ప వైదిక సంస్కృతి వాళ్లకు లేనందుకు వాళు తెగ బాధ పడి పోతున్నారని చెబుతుంటారు. నిజంగా వైదిక సనాతన ధర్మం అంత గొప్పదా? అది నిజంగా గొప్పదైతే అందరూ దాని గొప్ప తనానికి జేజేలు పలకవలసిందే! అయితే సనాతన ధర్మం అంటే ఏమిటి? ఆ సనాతన ధర్మంలో ఏమి ఉన్నది కొంచెం పరిశీలిద్దాం! ఏ సనాతన ధర్మం అంటే... వర్ణ ధర్మాలను కాపాడేది, కుల వ్యవస్థను కొనసాగించేది.ఏ సనాతన ధర్మం అంటే... అస్పృశ్యతను పాటించేది, వెలి వాడలకు కారణమైనది.ఏ సనాతన ధర్మం అంటే... విద్య- సంపద- అధికారం అందరికీ ఉండకూడదని చెప్పినది, మహిళలకు- దళితులకు ప్రాథమిక హక్కులను, మానవీయ హక్కులను నిరాకరించినది.ఏ సనాతన ధర్మం అంటే... దళితుల ముడ్డికి తాటాకు, మెడకు ముంత, నడుముకు గంట కట్టి ఆనందించినది.ఏ సనాతన ధర్మం అంటే... శూద్రులు వేదం చదివితే వాళ్ల నాలుకలు కోయమని చెప్పినది, వేదం వింటే వాళ్ల చెవుల్లో సీసం కరిగించి పోయమని చెప్పినది, వాళ్లు కులాంతర వివాహాలు చేసుకుంటే నరికి చంపమని చెప్పినది, వాళ్లు ఆస్తులు కూడ బెట్టితే వాటిని దౌర్జన్యంగా కాజేయమని చెప్పినది, శూద్రుడు



రాజుగా ఉన్న రాజ్యంలో బ్రాహ్మణుడు నివసించ రాదని చెప్పినది.ఏ సనాతన ధర్మం అంటే... అల్పజన హితాయ, అల్పజన సుఖాయ సిద్ధాంతాన్ని రూపొందించినది- బహుజన హితాయ, బహుజన సుఖాయ సిద్ధాంతాన్ని వ్యతిరేకించినది.ఏ సనాతన ధర్మం అంటే... పరాన్నభుక్కులుగా జీవించేది, రాజ్యం- రమణి వీర భోజ్యాలని రాజులకు బాగా నూరి పోసినది, నదులపై ఆనకట్టలు కడితే- సముద్ర యానాలు చేస్తే- భూగర్భ జలాలను పైకి తోడితే దేశానికి అరిష్టమని చెప్పినది.ఏ సనాతన ధర్మం అంటే... కుట్రలు, కుతంత్రాలు, కుయుక్తులతో, వెన్నుపోటులతో అధర్మ యుద్ధాలు చేసి, గెలిచామని విర్రవీగేది.ఏ సనాతన ధర్మం అంటే... నీతి బాహ్యమైన పురాణాలను నిత్యం ప్రజల మెదళ్ళకు ఎక్కించేది.ఏ సనాతన ధర్మం అంటే... జోగినీలను, దేవదాసీలను తయారు చేసినది, శృంగార బూతు కవిత్వంలో ఆరి తేరినది.ఏ సనాతన ధర్మం అంటే... మనుస్మృతిని ఇష్టంగా జుర్రుకునేది- మానవీయతను తెగ వాంతులు చేసుకునేది.ఏ సనాతన ధర్మం అంటే... మనిషికి గుణం కన్నా కులం మిన్నయని వాదించేది- కులం కన్నా గుణం మిన్న యంటే ససేమిరా అంగీకరించనిది.ఏ సనాతన ధర్మం అంటే... సతీ సహగమనాలను, కన్యాశుల్కాలను, బాల్య వివాహాలను స్త్రీల పై రుద్ది వాళ్ల బతుకుల్లో నిప్పులు పోసినది. ఏ సనాతన ధర్మం అంటే... మహిళలకు ఆస్తి హక్కును, పునర్వివాహాలను, భార్యా భర్తల విడాకుల చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకించినది.ఏ సనాతన ధర్మం అంటే... రాజా రామ్మోహనరాయ్, కందుకూరి, గురజాడ, దయానంద సరస్వతి, స్వామి అగ్నివేష్ వంటి సంఘ సంస్కర్తలను ధర్మ భ్రష్టులని, ధర్మ వినాశకులని దూషించినది.ఏ సనాతన ధర్మం అంటే... మనుస్మృతిని ప్రేమించేది, మత విద్వేషాలను, కులోన్మాదాలను, హింసోన్మాదాన్ని, సామాజిక వివక్షతలను, అసమానతలను పాటించేది- సమతా భావాల సందేశాలకు, ఆదేశాలకు, శాసనాలకు నిలయమైన భారత రాజ్యాంగం అంటే మింగుడు పడనిది.ఏ సనాతన ధర్మం అంటే... ప్రపంచమంతా విజ్ఞానశాస్త్ర సాయంతో అభివృద్ధి వైపు దూసుకు పోతుంటే- తాము మాత్రం యజ్ఞ బలులు, పురాణాలు, పాతివ్రత్యాలు, పూజలు, నోములు, వ్రతాలు, పిండాలు, శ్రాద్ధాలు, తద్దినాలు, జాతక బలాలు, రాశి ఫలాలు, గ్రహ బలాలు, గ్రహ దోషాలు, శాంతి పూజలు, వాస్తు, జ్యోతిష్యం, పంచాంగం వంటి వాటితో పాటు, లెక్క లేనన్ని అంధ విశ్వాసాలను ఉత్పత్తి చేస్తూ, మూఢత్వంలో తమకు సాటి ప్రపంచంలో మరెవరూ లేరని నిరూపించు కున్నది.ఏ సనాతన ధర్మం అంటే... శ్రేష్టమైన దయినా పర ధర్మాన్ని పాటించ కూడదని - హీనమైన దయినా స్వ ధర్మాన్నే పాటించమని ప్రబోధించినది. పైన చెప్పిన వైదిక సనాతన విషయాల్లో నాకు ఎంత వెదికినా ధర్మం అనేది ఏ మాత్రం కానరాలేదు- అందులో ఏమైనా గొప్పవి, ఆచరించ దగినవి, ఆదర్శంగా చెప్పుకో దగినవి ఏమైనా ఉన్నాయెూవెూ మీరు కూడా పరిశీలించండి.

**కృష్ణార్జునరావు,**
**కార్యకర్త, సాంస్కృతిక పునరుజ్జీవన సమితి, మన తెలుగు నేల.**


జై భీమ్

మీరేంతో మీకంత - మేమేంతో మాకంత

రాష్ట్రాలలో ఉన్న OC వర్గాలు రిజర్వేషన్స్ వలన
ఆ వర్గాలకు నష్టం జరుగుతోందని బాధపడుతున్నారు

అందువల్ల

అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే...
అంబేడ్కర్ ప్రతిపాదించిన జనాభా ప్రాతిపదికన
రిజర్వేషన్స్ కల్పించి అన్ని కులాలను ABCD లుగా
విభజించి సమన్యాయం చేయడానికి 75 సం.ల
తరువాత మొట్టమొదటి సరిగా AP,TS లో ఉన్న
1,20,000 మంది PARS సభ్యులు మద్దతు ఇస్తున్నారు

మరి మీరు కూడా www.puleambedkarrajyadhikarasamithi.com
వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి మద్దతు తెలుపగలరా ?

శివ భాగ్యరావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 08, సెప్టెంబరు 2023

# దళితుల వెంట


## ఆటగా మాటగా పాటగా...!

తరతరాలుగా అంటరానివారి పట్ల కొనసాగిన అసమానతలను, పీడనలను, అన్యాయాలను ఎదిరించడానికి అంబేద్కర్ ఏకవ్యక్తి సైన్యంగా బయలుదేరాడు. అంబేద్కర్ స్ఫూర్తితో, మూలవాసి సిద్ధాంతాన్ని సృష్టించిన మాస్టార్జీ (గంగాధరి శ్రీరాములు) హరిజనాభ్యుదయానికి కంకణం కట్టుకున్నాడు. హరిజనులపై జరిగిన అన్యాయాలను ఖండిస్తూ, వారికి కర్తవ్యాన్ని బోధిస్తూ, దారి దీపంలా నిలిచాడు. తమిళనాడులో కీలవేన్మణి, ఆంధ్రప్రదేశ్‌లో కంచికచెర్ల వంటి సంఘటనలు, బీహార్, బెల్చి, సాధుపూర్, భాగల్‌పూర్ వంటి ప్రాంతాల్లో మూకుమ్మడిగా మనుషులను మంటల్లో కాల్చి చంపడం, భాగల్పూర్ జైల్లో ఖైదీలుగా ఉన్న వాళ్ళ కళ్ళను పెరికివేయడం లాంటి దారుణాలు మాస్టార్జీని కలిచి వేశాయి. 'రండి రండి రండి– కదలి రండి/ ఓ దళిత సోదరులారా– ఇల పీడిత దీనులారా/ మీరుప్పెనలాగా ముందుకు రండి/ భూకంపంలా చెలరేగండి' అని 1977 మే ప్రాంతంలో రాసిన పాటతో మాస్టార్జీ ప్రస్థానం ప్రారంభమైంది. అంతవరకు సినిమాపాటలు, భక్తి గీతాలు పాడుతూ, డాన్స్ మాస్టర్‌గా ఉన్న మాస్టార్జీ, తన వెంట అంతవరకు బాంగోస్ వాయిస్తున్న కోలపురం అశోక్ కుమార్‌ను, కోరస్ పాడుతున్న పొక్కుల లక్ష్మయ్యను, హార్మోనియం వాయిస్తున్న రాసమాను చంద్రశేఖర్‌లను ఒప్పించి 1978 సెప్టెంబర్ 7న 'ఆంధ్రప్రదేశ్ దళిత కళామండలి' అనే సాంస్కృతిక సంస్థను స్థాపించాడు. ఈ సంస్థ హైదరాబాద్‌లోని బొల్లారం, అల్వాల్ ప్రాంతాలలో మొదట పనిచేసింది. అడ్డగుట్ట ప్రాంతంలో ఖాళీ స్థలంలో జిఎం అంజయ్య గుడిసెలు వేయిస్తూ పేదలకు ఆశ్రయం కల్పిస్తున్న తరుణంలో ఆయనతో కలిసి పనిచేశారు. అప్పుడప్పుడే రంగంలోకి వస్తున్న పీపుల్స్‌వార్ అభిమానులు, అనుచరులు ఆయనతో కలిసి కొనసాగారు. పురుషోత్తం, డిఎన్ఆర్ పెంటయ్య, అనంతి నర్సింగ్ దాస్‌లతో పాటు శ్రీకాకుళానికి చెందిన ఎం బాబురావు మాస్టార్జీని ఈ గుడిసెల పోరాటంలో భాగస్వామిని చేశారు. జిఎం అంజయ్య కొత్తగా నిర్మిస్తున్న అంబేద్కర్ విద్యా నికేతన్ పాఠశాల పిల్లలకు ఆట, మాట, పాటతో నేర్పించమని కోరినప్పుడు, మొట్టమొదటిసారిగా 1977 డిసెంబర్ 6న అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా 'అందుకో దండాలు – బాబా అంబేద్కరా' అనే పాటను రాసి పాడారు. ఈ ఉత్తేజిత గీతం దళితులకు, దళిత సభలకు జాతీయగీతంగా మారి మాస్టార్జీని చిరంజీవిని చేసింది. 'రండి రండి కదలిరండి' అనే పాటతో పుట్టిన ఈనాటి విశ్వజన కళామండలి (దళిత కళామండలి) ఇంతింతై వటుడింతైనట్టు క్రమంగా హైదరాబాద్ మొత్తం విస్తరించింది. 1985లో జూలై 17న కారంచేడు సంఘటనలో ఉద్భవించిన దళిత మహాసభ నుంచి అంబేద్కర్ సంఘం, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ వంటి ఎస్సీ ఎస్టీ బీసీ అనేక సంఘాల ఉద్యమాలలో సాంస్కృతిక సారథ్యం వహించి ఎన్నో ప్రదర్శనలు ఇచ్చింది. ఈ క్రమంలోనే మాన్యశ్రీ కాన్షీరాం బహుజన సమాజ్ పార్టీతో ఆయన చనిపోయేవరకు పనిచేస్తూ, ఇప్పటికీ అనేక సామాజిక ఉద్యమాలతో పాటు అభ్యుదయ వామపక్ష ప్రజాస్వామ్య ఉద్యమాల కార్యక్రమాలు ఏవి జరిగినా, తన వంతు భాగస్వామ్యాన్ని అందిస్తూ వస్తుంది విశ్వజన కళామండలి. అంబేద్కర్ రచనలతో, పోరాట పటిమతో ప్రభావితుడైన మాస్టార్జీ అంబేద్కర్ జీవిత చరిత్రను, పోరాట పటిమను పాటల ద్వారా దళిత కళామండలి వేదికపై వినిపిస్తూ ప్రజలను చైతన్యపరిచారు. 1980 నుంచి 1984 వరకు అంబేద్కర్ యువజన సంఘం పక్షాన, 1985 కారంచేడు సంఘటన తర్వాత దళిత మహాసభ పక్షాన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన దళిత కళామండలి 1987 నుంచి గ్రామ గ్రామాన విస్తరిస్తూ, రాష్ట్రంలో గల 23 జిల్లాలలో సంస్థలను ప్రారంభించే స్థాయికి ఎదిగింది. ఒకనాడు అంబేద్కర్ పేరు ఉచ్చరించడానికి సిగ్గుపడ్డ దళితులను, ఆయన పేరెత్తితేనే కంపరమెత్తిన కమ్యూనిస్టులను, అగ్రవర్ణ రాజకీయ పార్టీలను నేడు ఆయన నామ జపం చేసే స్థాయికి తెచ్చిన సాంస్కృతిక సంస్థ ఆంధ్రప్రదేశ్ దళిత కళామండలి. కారంచేడు, నీరుకొండ, పదిరి కుప్పం, చుండూరు, తుజాల్పూర్, బస్వాపూర్‌లలో జరిగిన అన్ని హత్యాకాండలకు వ్యతిరేకంగా పోరాడి బాధితులకు అండగా నిలిచి, తన సాంస్కృతిక భాగస్వామ్యాన్ని అందించింది. అంతవరకు ఉద్యమ గీతాలు అంటే ఎర్రజెండావే అన్న భ్రమలో ఉన్న సాంస్కృతిక దళాలకు, ప్రజలకు పూలే, అంబేద్కర్, పెరియార్, నారాయణ గురు, కాన్షీరాంల ఉద్యమాల ప్రభావంతో రూపొందిన పాటలను పరిచయం చేసి, అసలైన ఉద్యమ గీతాలు అంటే ఇవేనన్న దృఢ నిశ్చయానికి వచ్చేలాగా కార్యక్రమాలను నిర్వహించింది. సాంస్కృతిక రంగంలో తన జన కథతో నూతన ఒరవడులను ఆంధ్రప్రదేశ్ దళిత కళామండలి సృష్టించింది. మొదటగా అంబేద్కర్‌పై పాటలు, నాటకం, టెలిఫిల్ములను, చలనచిత్రాన్ని నిర్మించింది దళిత కళామండలియే. 1993లో రాష్ట్రంలో గల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఉద్యమ నాయకులందరినీ ఒకే వేదికపై తెచ్చి, కాన్షీరాం సమక్షంలో కూర్చోబెట్టి తన 17వ వార్షికోత్సవాన్ని తెలుగు లలిత తోరణంలో దళిత కళామండలి ఘనంగా జరుపుకుంది. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను కేవలం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మాత్రమే చేస్తున్న ఉత్సవకమిటీని ఒప్పించి, ఉదయం నుంచి సాయంత్రం వరకు హైదరాబాద్‌లో ట్యాంక్ బండ్‌పై జరపడానికి, అందులో అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడానికి ఆంధ్రప్రదేశ్ దళిత కళామండలి పూనుకున్నది. తిరుమల తిరుపతి దేవస్థానం వారు దళిత గోవిందం కార్యక్రమం తీసుకోవడానికి పరోక్ష కారణం దళిత కళామండలి ప్రతి ఏటా నిర్వహిస్తున్న మూలవాసుల మాసోత్సవ కార్యక్రమం ప్రభావమే. ఇలా ఆట పాట మాట కాక తాత్విక రంగంలో తన మూలవాసుల సిద్ధాంతంతో ఆకాశమంత ఎత్తుకు ఎదిగింది. 2010లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన దళిత ఆత్మగౌరవ ఉత్సవాన్ని 'వందగొంతులు – వేయు డప్పులు' కార్యక్రమంతో ప్రారంభించేందుకు ఆంధ్రప్రదేశ్ దళిత కళామండలి ప్రేరణగా నిలిచింది. ఈ సెప్టెంబర్ 7తో 45 ఏళ్ల జైత్రయాత్రను పూర్తి చేసుకున్న దళిత కళామండలి ఇదే ఆశయంతో మరింత ముందుకు సాగాలని ఆశిద్దాం.

# లక్షల మెదల్ల కదలిక జనంకవి కాళోజీ

### నేడు కాళోజి జయంతి, తెలంగాణా భాషా దినోత్సవం

ఆనాటి నిజాం ప్రభుత్వ దమనీతికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన తన గొంతుకను వినిపించాడు, జనం కోసమే తన కలాన్ని నడిపించాడు, జనం మధ్యనే తన బతుకును గడిపిన అరుదైన తెలంగాణ తెలుగు మహాకవి బహుభాషా కోవిదుడు కాళోజి నారాయణరావు గారు. నా గొడవ రచనతో తెలుగు రాష్ట్రాలలో ఆయనొక సంచలనం అయ్యాడు. హింస తప్పంటూనే రాజ్య హింస మరీ తప్పు అని నినదించిన జనం కవి కాళోజి. తెలంగాణ గడ్డపై తెలంగాణ బిడ్డలు విముక్తి పోరులో ఓ విప్లవ కెరటం, ఎవని వాడుక భాష వాడు రాయాలె. ఇట్ల రాస్తె అవతలోనికి తెలుస్తదా అని ముందర్నే మనమనుకునుడు, మనను మనం తక్కువ చేసుకున్నట్లె. ఈ బానిస భావన పోవాలె. పలుకు బడుల భాషగావాలె. – అని చెప్పిన స్వభాషాభిమాని కాళోజీ. తెలుగు బిడ్డవురోరి తెలుగు మాట్లాడుటకు– సంకోచ పడియెదవు సంగతేమిటిరా? అన్యభాషలు నేర్చి ఆంధ్రంబు రాదంచు– సకిలించు ఆంధ్రుడా! చావవేటికిరా.. అని చెప్పిన కాళోజి సెప్టెంబర్ నెల 9 వ తేదీ వీరి జయంతి, నేడు తెలంగాణా భాషా దినోత్సవం సందర్భంగా వారికి అక్షర నివాళి సమర్పించుకుందాం: కాళోజీ జననం విద్యాభ్యాసం: కాళోజి గారి పూర్తి పేరు రఘువీర్ నారాయణ లక్ష్మీకాంత్ శ్రీనివాసరావు రామరాజు పేరును కుదించి కాళోజి అంటూ కాళన్నా అంటూ గౌరవంగా పిలుస్తారు. కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా రత్తిహల్లి గ్రామంలో 1914 సెప్టెంబర్ 9వ తేదీన రమాబాయమ్మ, కాళోజి రంగారావు దంపతులకు జన్మించాడు. తల్లి కర్ణాటక ఆడపడుచు తండ్రి మహారాష్ట్రుడు. చిన్నతనంలోనే తల్లి మరణించారు. కొంతకాలం మహారాష్ట్రలోని ఛాయారాం గ్రామంలోని గడిపాడు, ఆ తర్వాత తెలంగాణలో ఇల్లందులో కొంతకాలం నివసించి 1917 నుండి వరంగల్ జిల్లాకు తరలివచ్చారు మడికొండలో స్థిరపడ్డారు, విద్యాభ్యాసం హైదరాబాద్ జై మహల్ న్యాయ పాఠశాలలోనూ సిటీ కాలేజీలోనూ హన్మకొండలోని కాలేజీ ఉన్నత పాఠశాలలోనూ మెట్రిక్యులేషన్ పూర్తి చేశాడు. 1939లో హైదరాబాద్ హైకోర్టు అనుబంధంగా ఉన్న న్యాయ కళాశాలలో న్యాయ శాస్త్రంలో డిగ్రీ పట్టా అందుకున్నారు 1940లో రుక్మిబాయితో వివాహం జరిగింది. కొంతకాలం లా ప్రాక్టీస్ కూడా చేశాడు. కానీ న్యాయవాద వృత్తిలో ఒక్క రూపాయి కూడా సంపాదించుకోలేదు. కాళన్నది ఒక విలక్షణమైన వ్యక్తిత్వం, తాను ఏ ఒక్క సిద్ధాంతానికి కట్టుబడి ఉండలేదు కానీ నిజానికి ఎక్కడ సమస్యలు ఉన్నా ఎక్కడ పోరాటాలు ఉన్నా అక్కడికి వెళ్లి వారితో కలిసి పోయేవారు, కాళన్న గొప్ప జాతీయవాది ఏ ఇజానికి కట్టబడకపోయినా ప్రజల పక్షం తన కళలాన్ని ఎక్కుపెట్టాడు, అంతేకాదు ఒకసారి పోలీసులు పట్టుకుని ఏమిటి ఎక్కడ ఏ ఉద్యమాల్లో చూసిన నీవే ఉంటున్నావని కాళన్నను ప్రశ్నిస్తే వారి సమాధానం ఒక్కటే చెప్పాడు "నేను పౌర హక్కుల కోసం పనిచేస్తానన్నాడు" విద్యార్థి దశ నుండే పెత్తందారీతనాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమాల్లో పాల్గొన్నారు, వెట్టి చాకిరి నిర్మూలన కోసం పోరాడినాడు, అసలు వెట్టి చాకిరీ వ్యవస్థ ఉన్నందునే భూస్వామ్య వ్యవస్థ కారణమంటూ నినదించాడు. విద్యార్థి దశలోని నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిషేధాజ్ఞలను ధిక్కరించాడు, తెలంగాణ ప్రజలపై తీవ్రంగా జరిగే హింసలు దౌర్జన్యాలను ఖండించాడు, అందుకే తెలంగాణ ఉద్యమం అవసరమేననే నిర్ణయానికి వచ్చాడు కాళన్న. 1930 లోని గ్రంథాలయ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించాడు, తెలంగాణలో ప్రతి గ్రామంలోనూ ఒక గ్రంథాలయం ఉండాలనేది కాళన్న కోరిక, 1945లో వరంగల్ కోటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడానికి ప్రయత్నించినందుకు మొదటిసారి కాళోజీకి వరంగల్ నగర బహిష్కరణ విధించారు. సత్యాగ్రహ ఉద్యమాల్లో పాల్గొని 25 సంవత్సరాల వయసులోనే జైలు శిక్ష అనుభవించిన దేశభక్తుడు కాళన్న, స్వరాజ్య సమరంలో పాల్గొన్న ఉస్మానియా విశ్వ విద్యాలయం విద్యార్థులకు తన సహకారం అందించాడు. వారిని నాగపూర్ విశ్వవిద్యాలయంలో చేర్పించి విద్యార్థులను ఆదుకున్నాడు. 1939, 1943లలో కాళన్నకు రెండుసార్లు జైలు శిక్ష విధించారు అప్పటి ఉమ్మడి రాష్ట్ర పరిస్థితులను గమనించి 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తాను పాల్గొన్నారు, తెలంగాణ వాదిగానే జీవించాడు, ఇక కాళోజి బహిష్కరణకు గురైన రెండవ సంఘటన.. వరంగల్ కోటలో మొగలయ్య అనే కాంగ్రెస్ కార్యకర్తను రజాకార్లు దారుణంగా హత్య చేశారు, ఈ సంఘటన తెలుసుకోవడానికి అప్పటి ముఖ్యమంత్రి మీర్జా ఇస్మాయిల్



వరంగల్ పట్టణాన్ని సందర్శించాడు, అక్కడ పరిస్థితులు చూసి కాళోజీని ఆరు నెలల పాటు వరంగల్ నగర బహిష్కరణ చేశాడు. మరో సంఘటన తొమ్మిదో ఆంధ్ర మహాసభ హనుమకొండ దగ్గర జరిగింది. ఆ సభకు వేలాదిగా తరలివచ్చారు ఖమ్మంలోని హరిజన బాలికల పాఠశాల నుండి విద్యార్థులను రప్పించి ఆ సభలోని వారికి నీళ్లు ఇప్పించిన ఘటన సనాతన వాదుల ఆగ్రహానికి గురైంది, దీనిపై చాలా గొడవే జరిగింది. కాళోజీ అభ్యుదయ వాది కూడా, కులాలకుతీతంగా పోరాటాలు నడిపిన గొప్ప స్వాతంత్ర సమర యోధుడు, రజాకారులంటే స్వచ్ఛంద సేవకుడు– వాలంటీర్ అని అర్థం. కానీ ఇక్కడ వారు చేసేది మాత్రం హత్యలు, మానభంగాలు, ప్రాచీన శిల్పాలను విధ్వంసం చేయడం. ఇక్కడో విషయం గుర్తు చేసుకోవాలి.. బ్రిటిష్ వారెప్పుడూ సాహితీ సభలకు గానీ, మత పరమైన ఉత్సవాలకు అడ్డు చెప్పలేదు. కానీ నిజాం ప్రభువులు మాత్రం సాహిత్య సభలు జరుపుకోవాలంటే ముందుగా అనుమతి తీసుకోవాలన్న కట్టుబాట్లు విధించింది. అనుమతి తీసుకుని సాహిత్య సభలు, గణేష్, దసరా పండుగల ఉత్సవాలు జరుపుతుంటే, రజాకార్లు వచ్చి గలాటాలు సృష్టించి, ఆటంకం కల్గించేవాళ్ళు, గొడవలు చేసి, హత్యలు చేసే పరిస్థితుల దాకా సమస్యలు సృష్టించేవాళ్ళు. ఇంతటి అభ్యుదయవాది, విప్లవమూర్తి కాళోజికి పోలీసు చర్యల అనంతరం కూడా కమ్యూనిస్ట్ లు తెలంగాణా రైతాంగ పోరాటం సాగించటం కాళోజికి ఇష్టంగా వుండలేదు. నిజాంను భారత ప్రభుత్వాన్ని ఒక త్రాసులో పెట్టి తూచిన పద్ధతిని నిరసించాడు. ప్రభుత్వం చేపట్టనున్న ప్రజాస్వామ్య పాలన విధానాన్ని పరీక్షించకుండానే నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన పద్ధతిలోనే భారత ప్రభుత్వాన్ని దాని సైన్యాన్ని ఎదుర్కోవాలన్న నిర్ణయం సరైనది కాదని కాళోజి అభిప్రాయం. రచయితగా ఉద్యమకారుడిగా కాలోజి: బూటకం ఎన్కౌంటర్లను నిరసించాడు, ప్రజల ఓటును నిర్బంధిస్తున్న పీపుల్స్ వార్ ఎన్నికల బహిష్కరణకు పిలుపు ఇవ్వడాన్ని కూడా పూర్తిగా వ్యతిరేకించాడు, కాలోజీ బహుముఖ ప్రజ్ఞుడే కాదు బహు బాషా కోవిదుడు, బహువిధ కోణాల్లో తన సాహిత్యంలో సామాజిక ప్రజా అభ్యుదయ, రాజకీయ కోణాల్లో ఎంతగానో మనం తెలుసుకోవచ్చు. ఇప్పటిదాకా స్వాతంత్యానికి పూర్వం నిజాం ప్రభుత్వ విధానాలు, రజాకార్ల దురాగతాలు ఎదిరించిన పోరాట ధీరుడిగా తెలంగాణ పరిస్థితులను అర్థము చేసుకున్న ఫక్తు తెలంగాణ ఉద్యమకారుడిగా తెలంగాణ వాది కాళన్న. ఇంతకుమించి ఆయనో అక్షరోద్యమం. జనం భాషకు జై కొట్టిన తెలంగాణ వాది, తెలంగాణ భాష యాస పట్ల, వాటి గుర్తింపు పట్ల బాగా పరితపించేవాడు. తెలంగాణ భాష మీద అపారమైన ప్రేమ గౌరవం ఎక్కువగా ఉండేది. తెలుగు భాషను నిర్లక్ష్యం చేస్తూ పరభాష వ్యామోహాన్ని ఏమాత్రం ఒప్పుకోడు. పరభాషను గౌరవిస్తూనే అమ్మ భాష తెలుగును నిర్లక్ష్యం చేయడం తప్పుగా భావిస్తాడు. తెలుగు భాషకు పూర్వ వైభవం రావాలని కోరుకున్నాడు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల్ని ఎంతో అభిమానిస్తారు, వాటికి మళ్లీ గొప్ప గుర్తింపు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాడు, తెలంగాణ ఉద్యమ కాలం నుండే భాషా విప్లవం కూడా వచ్చేసింది. తెలంగాణ యాసకొక ప్రత్యేక సాంస్కృతిక వైభవం వచ్చేసింది. ఎంతో నిర్లక్ష్యానికి, వెనుకబాటుతనానికి, హాస్యానికి పరిమితమైన 'యాస' నేడు అగ్రగామిగా నడుస్తోంది. 'నా గొడవ' కావ్యాన్ని పరిశీలిస్తే.. 'అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి, అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి': అంటూనే అన్యాయాన్ని ఎదిరించినోడు నాకు ఆరాధ్యుడు అంటాడు కాళన్న, అట్లాగే ఉదయం కానే కాదనుకోవడం నిరాశ, ఉదయించి అట్లాగే ఉండాలని కోవడం దురాశ, అంటూ మార్గనిర్దేశనం చేస్తాడు. సామాజిక బాధ్యతను గుర్తు చేస్తూ "పుట్టక నీది, చావు నీది, బతుకు దేశానిది" అంటాడు. నిజానికి ఇవి ఎంత గొప్ప మాటలో, అర్థం లోతుగా స్ఫురిస్తే మనిషి సంఘజీవి అన్న విషయం గుర్తుకొస్తుంది. తెలుగు భాష గురించి మాట్లాడుతూ 'తెలుగు వాడినై తెలుగురాదనచు సిగ్గు లేక ఇంకా చెప్పు టెందుకు..రా అని నిలదీస్తూనే అలాంటి వారిని ఏకలించి 'ఆంధ్రుడా చావవెందుకురా' అని పరభాషా వ్యామోహ పీడుతులపై మాతృభాషను విస్మరించడం గొప్ప అనుకునే వారిపై పేల్చిన తూటాల్లాంటి మాటలివి.

కొన్నిముఖ్య ఘటనలు :

1930లో గ్రంధాలయోద్యమం లో పాల్గొన్నారు

1945 లో పరిషత్ మహాసభలను దిగ్విజయంగా నిర్వహించాడు

1953లో తెలంగాణా రచయితల సంఘం ఉపాధ్యక్షులు

1958–60 వరకూ తెలంగాణా శాసన మండలికి స్వతంత్రంగా ఎన్నికవడం

1957–61 లో 'గ్లోసరీ ' కమిటీ సభ్యులు

1972లో స్వాతంత్ర్య సమర యోధులకిచ్చే 'తామ్రపత్ర' పురస్కారం ఇందిరమ్మ చేతుల మీదుగా అందుకున్నారు. 1977లో స్వతంత్ర అభ్యర్థిగా ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం నుండీ జలగం వెంగళరావు పై పోటీ చేసి ఓడిపోవటం

1996లో సహృదయ సాహితీ విశాఖ వారిచే 'గురజాడ అవార్డు', 1996లో కళాసాగర్ మద్రాస్ వారి విశిష్ట పురస్కారం,

1997లో కాకతీయ విశ్వవిద్యాలయం వారిచే డాక్టరేట్ ప్రధానంఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సభ్యుడు,తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు, బూర్గుల రామకృష్ణారావు మెమోరియల్ మొదటి పురస్కారం అందుకున్నాడు1968 లో 'జీవనగీత' రచనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే అనువాద పురస్కార గ్రహీత వరంగల్ లో నెలకొన్న వైద్య విద్యాలయానికి కాళోజీ పేరు పెట్టారు – సాహితీ సంఘాలచే రామినేని ఫౌండేషన్ అవార్డు

దాడిచర్ల ఫౌండేషన్ అవార్డు

"ప్రజాకవి " బిరుదు.

కాళోజీ జన్మదినోత్సవాన్ని "తెలంగాణ భాషా దినోత్సవం" గా ప్రకటించారు

1992 : పద్మవిభూషణ్ – భారత రెండవ అత్యున్నత పౌర పురస్కారం

కాళోజీ తెలుగు భాషలోనే కాకుండా కన్నడ మరాఠీ ఉర్దూ హిందీ భాషల్లో కూడా కవిత్వం రాశాడు.

ఇతర కార్యక్రమాలలో కాళోజీ:

ఆర్యసమాజ సభలు ఊరేగింపులు, కాంగ్రెస్ కమ్యూనిస్టుల కార్యకలాపాలు, రచయితల సభలో పాల్గొన్నారు, ఉద్యమ మిత్రులుగా మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, జమలాపురం కేశవరావు వీవీ నరసింహారావు లాంటివారికీ సాహిత్యం, రాజకీయంలో మార్గదర్శనం చేశారుఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు పాములపర్తి సదాశివరావుతో కలిసి తెలంగాణ ప్రత్యేక సంచిక వెలువరించాడు. కాళోజీ రచనలు: అణాకథలు, నా భారత దేశ యాత్ర, పార్థివ వ్యయము, కాలోజీ కథలు, నా గొడవ, జీవన గీత తుది విజయం మనది, తెలంగాణ ఉద్యమ కవితలు, ఇది నా గొడవ, బాపూ!బాపూ!!బాపూ!!!

ఇక కాళోజి గురించి మరికొంత : ఎవని వాడుక భాష వాడు రాయాలె, మనల్ని మనం తక్కువ చేసుకునే బానిస భావన పోవాలె .భాష రెండు తీర్లుగా ఉంటుందని చెబితే ఒకటి బడి పలుకుల భాష రెండోది పలుకు బడుల భాష, మనకు పలుకు బడుల పలుకు బడుల భాష గావలె అన్నాడు కాళోజి, ఒక సిరాచుక్క లక్షల మెదళ్లకు కదలిక, అంటాడు నిజంగా ఒక సిరా చుక్కతో లక్షలాది మెదళ్ళలో గొడవ సృష్టించి వినిపించి నిఖార్సైన తెలంగాణ బిడ్డడైనాడు.

కాళోజీ భాషలో కఠినత్వం, అక్షరాలు పరుషంగానే మాట్లాడతాయి. ఉదాహరణకు 'ఆంగ్లమందున మాటలనగానే ఇంత కులికేదా వెందుకురా ' అని అంటాడు అంతేకాదు తెలుగు భాష పట్ల కాళోజికున్నది అవ్యాజమైన ప్రేమ కాకపోతే మరాఠీవాడిగా జన్మించి వరంగల్ గడ్డలో అడుగిడి తెలంగాణా బిడ్డగా స్థిరపడి 'నామాతృభాష తెలుగు'యని చాటుకున్న తెలుగు భాషా స్వచ్ఛ ప్రేమికుడు. సాహిత్యం అంటేనే 'నా గొడవ' గుర్తుకు వస్తుంది ఎవరికైనా 'నా గొడవ' అంటే అదేదో వ్యక్తిదనో, కుటుంబానిదో అనుకుంటారు కానీ అది సమకాలీన సామాజిక పరిణామాలను అధిక్షేపించే అక్షర కావ్యం, ఇది ప్రపంచ మాలిన్యాన్ని తుడిచేసే జీవనది లాంటిది అంటాడు కాళోజి. సమాజంలో జరిగే అన్యాయాలను ధిక్కరిస్తూ ఉద్యమాలలో పాల్గొన్నారు, వాటిపై కథలు కవితలు గేయాలు ఎన్నింటినో రాశాడు, సామాజిక అంతరాలపై కూడా పోరాటం చేశాడు, నల్గొండలో నాజీల నగ్నృత్యం ఇంకెన్నాళ్లు అని ఘర్జించిన కవి కాళోజి. చివరగా 'కాలం వ్యక్తం చేయక కళయని రాసిన కవితలు చాలింక కలం చేత కదలింపకున్నచో కాలోజీ కాయమే చాలింక' అని ముందుగానే తన గురించి తానే చెప్పుకున్న మహోన్నత కవి హృదయం వారిది, ఇంకొద్ది కాలంలో తన చిరకాల స్వప్నం తెలంగాణా ఫలించేందుకు ముందుగానే తన 88 వ ఏట అనగా 2012 ఏప్రిల్ 12వ తేదీన ఆఖరి శ్వాస వదిలాడు కాళోజి, వీరి పార్థివ శరీరాన్ని మెడికల్ కాలేజీకి ఇచ్చివేశారు, కాళోజీకి తెలుగు భాష పై మక్కువ, తెలంగాణ ప్రాంతీయ వాదంపై లక్ష్యం, సమాజాభ్యున్నతి, జాతీయవాదం అన్యాయాలను ఎదిరించే ధీరత్వం.

కవిత్వం ఓ రాష్ట్రానికి, ప్రాంతానికో పరిమితం కాకుండా ఓ పాఠంగా ప్రతి ఒక్కరూ చదివి కాళోజీ నుండి స్ఫూర్తి పొందాలి, వారి మార్గంలో నడిచి సంఘ శ్రేయస్సు కై ప్రతి ఒక్కరూ జీవించాలి, ఈరోజు తెలంగాణ ప్రముఖ కవి కాళోజీ 107వ జన్మదినోత్సవం, తెలంగాణా భాషా దినోత్సవంరోజున "తెలుగువాది" గా అర్పిస్తున్న నా అక్షర నివాళులు.

**దాసన్నగారి కృష్ణమూర్తి.**
**అనంతపురము**

# భారతీయ రైల్వేల గతి శక్తి విశ్వవిద్యాలయ (జి ఎస్ వి ) వడోదర మరియు ఎయిర్‌బస్ ఏరోస్పేస్ టీచింగ్ , రీసెర్చ్ కోసం మెమోరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ ( ఎం ఓ యూ ) పై సంతకం




హైదరాబాద్: భారతీయ విమానయాన రంగాన్ని గణనీయంగా బలోపేతం చేసేందుకు ఇండియన్ రైల్వేస్ యొక్క గతి శక్తి విశ్వవిద్యాలయ (జి ఎస్ వి ) వడోదర మరియు ఎయిర్‌బస్ సహకారంతో ముందుకు సాగేందుకు నిర్ణయించింది . ఇందులో భాగంగా మిస్టర్ రెమి మెయిలార్డ్ (అధ్యక్షుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్, ఎయిర్ బస్ ఇండియా మరియు దక్షిణాసియా) మరియు ప్రొఫెసర్ మనోజ్ చౌదరి (వైస్-ఛాన్సలర్, గతి శక్తి విశ్వవిద్యాలయ) మధ్య న్యూఢిల్లీలోని రైల్ భవన్‌లో గురువారం ఒక అవగాహన ఒప్పందం (మెమోరాండం ఆఫ్ అండర్స్టాండింగ్) పై సంతకం చేసారు . గతి శక్తి విశ్వవిద్యాలయ మొదటి ఛాన్సలర్ అయిన రైల్వే, కమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్ మరియు ఐటి శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ సమక్షంలో ఎంఓయుపై సంతకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు ఛైర్‌పర్సన్ మరియు సీఈఓ శ్రీమతి జయ వర్మ సిన్హా, రైల్వే బోర్డు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఎయిర్‌బస్ మరియు టాటా ఇటీవలే వడోదర (గుజరాత్)లో భారతదేశంలో సి 295 ఎయిర్‌క్రాఫ్ట్ సదుపాయాన్ని రూపొందించడానికి, ఆవిష్కరించడానికి, తయారు చేయడానికి మరియు అభివృద్ధి చేయడానికి గాను తమ భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. ఎయిర్‌బస్ ప్రపంచంలోనే అతిపెద్ద వాణిజ్య విమానాల తయారీదారు . హెలికాప్టర్లు, రక్షణ మరియు అంతరిక్ష పరికరాలలో ప్రముఖ నిర్మాత. కంపెనీ భారతదేశంతో సహజీవన వృద్ధికి దీర్ఘకాల సంబంధాన్ని కలిగి ఉంది. కంపెనీ భారతదేశాన్ని గ్లోబల్ ఏవియేషన్‌లో కీలకమైన డ్రైవర్‌గా గుర్తించడంతోపాటు ఒక అనివార్యమైన ప్రతిభ మరియు వనరుల కేంద్రంగా గుర్తించింది. . భారతదేశంలో ఎయిర్‌బస్ యొక్క వ్యాపార వ్యూహానికి మేక్ ఇన్ ఇండియా కేంద్రంగా ఉంది.

ఈ సందర్భంగా శ్రీ అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ, "జి ఎస్ వి ఒక ఇంటెన్సివ్ పరిశ్రమ- ఇది విద్యా భాగస్వామ్యాలపై దృష్టి పెడుతుంది. ఇందులోని కోర్సులన్నీ పరిశ్రమ సహకారంతో రూపొందిస్తారు . జిఎస్‌విలో చదివే విద్యార్థులు పరిశ్రమలో చేరేందుకు సిద్ధంగా ఉంటుంది రవాణా మరియు లాజిస్టిక్స్ రంగాలలో ఉపాధి కోసం ఈ కోర్సును ఎక్కువగా ఎంచుకుంటారు . .ఈ లక్ష్యాన్ని సాధించడంలో ఎయిర్‌బస్‌తో ఎంఓయూ అనేది ఒక ముఖ్యమైన దశ.ఈ కార్యక్రమంలో ఎయిర్‌బస్ ఇండియా మరియు దక్షిణాసియా ప్రెసిడెంట్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ . రెమి మైలార్డ్ మాట్లాడుతూ, "భారతదేశంలో ఏరోస్పేస్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్న కంపెనీగా, మానవ మూలధన అభివృద్ధిలో పెట్టుబడి పెట్టడం మా బాధ్యత అని తాము గుర్తించామన్నారు . గతి శక్తి విశ్వవిద్యాలయతో భాగస్వామ్యం దేశంలో నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి యొక్క బలమైన పైప్‌లైన్‌ను అభివృద్ధి చేస్తుంది, ఇది వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏరోస్పేస్ రంగానికి సేవ చేయడానికి భవిష్యత్తులో సిద్ధంగా ఉంటుందని తెలిపారు .ఈ పరిశ్రమ-విద్యా భాగస్వామ్యం, రెగ్యులర్ విద్యార్థులు మరియు వర్కింగ్ ప్రొఫెషనల్స్ కోసం సెక్టార్-సంబంధిత స్కిల్లింగ్ కోర్సులు మరియు ప్రోగ్రామ్‌ల సహ-అభివృద్ధి మరియు సహ డెలివరీని అనుమతిస్తుందని తెలిపారు , ఫ్యాకల్టీకి ఉమ్మడి పరిశోధన మరియు పరిశ్రమ అనుభవాలు, విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు మరియు ప్లేస్‌మెంట్లు మరియు స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌లు వుంటాయని పేర్కొన్నారు . ఈ పరిశ్రమ లో అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుందన్నారు . ఎయిర్‌బస్ ఇండియన్ ఆపరేషన్స్‌లో 15000 మంది విద్యార్థులు చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నట్టు అయన తెలిపారు .గతి శక్తి విశ్వవిద్యాలయ ( జి ఎస్ వి ) వడోదర 2022లో పార్లమెంటు చట్టం ద్వారా స్థాపించబడింది, మొత్తం రవాణా మరియు లాజిస్టిక్స్ రంగాలలో అత్యుత్తమ తరగతి మానవశక్తి మరియు ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో దీనిని ప్రారంభించామన్నారు . సెంట్రల్ యూనివర్సిటీని రైల్వే మంత్రిత్వ శాఖ, ప్రభుత్వం స్పాన్సర్ చేస్తుందని తెలిపారు . భారతదేశానికి చెందిన మరియు రైల్వేలు, కమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్స్ మరియు ఐటి శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ మొదటి ఛాన్సలర్‌గా ఉన్నారు. రవాణామరియు లాజిస్టిక్స్ రంగాలపై ప్రత్యేకంగా దృష్టి సారించి, రైల్వేలు, షిప్పింగ్, ఓడరేవులు, హైవేలు అంతటా జాతీయ అభివృద్ధి ప్రణాళికలు (పి ఎం గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ 2021 మరియు నేషనల్ లాజిస్టిక్స్ పాలసీ 2022) యొక్క లక్ష్యాన్ని నెరవేర్చడానికి నెలకొల్పబడిన మొట్టమొదటి విశ్వవిద్యాలయము జి ఎస్ వి . రోడ్లు , జలమార్గాలు మరియు విమానయానం మొదలైనవి. డిమాండ్-ఆధారిత పాఠ్యాంశాలను అనుసరించి మరియు భారతీయ రైల్వేలోని అన్ని కేంద్రీకృత శిక్షణా సంస్థల యొక్క అత్యాధునిక మౌలిక సదుపాయాలను అనుసరించి జి ఎస్ వి సాంకేతికత, ఆర్థిక శాస్త్రం, నిర్వహణ మరియు విధానాలతో ఈ కోర్స్ ఉంటుందని తెలిపారు . మల్టీడిసిప్లినరీ టీచింగ్ (బాచిలర్స్/మాస్టర్స్/డాక్టోరల్), ఎగ్జిక్యూటివ్ ట్రైనింగ్ మరియు రీసెర్చ్. జి ఎస్ వి భారతీయ రైల్వే ప్రొబేషనర్లు మరియు సేవలందిస్తున్న అధికారులకు కూడా శిక్షణనిస్తుందని పేర్కొన్నారు . పరిశ్రమ-ఆధారిత మరియు ఇన్నోవేషన్-లీడ్ యూనివర్సిటీ అయినందున, జి ఎస్ వి ఇప్పటికే ప్రపంచంలోని ప్రముఖ సంస్థలు మరియు పరిశ్రమలతో అనేక సహకారాన్ని కలిగి ఉందన్నారు .

# విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యం

## సెయింట్ ఆన్స్ కాలేజ్ సెక్రటరీ వనమా రామకృష్ణారావు పెన్సిల్ స్కెచింగ్ పోటీలకు విశేష స్పందన



చీరాల, సెప్టెంబర్ 07, ప్రజాపాలన : విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే, కళాశాలలో వివిధ రకాలైన పోటీలను నిర్వహిస్తున్నామని, పోటీలలో భాగంగానే, కళాశాలలో పెన్సిల్ స్కెచింగ్ పోటీలను నిర్వహించినట్లు, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సెక్రటరీ వనమా రామకృష్ణారావు అన్నారు. కళాశాల పెయింటింగ్ అండ్ స్కెచింగ్ క్లబ్ వారి ఆధ్వర్యంలో, టీచర్స్ లైట్ ది వే అండ్ ఇంజినీర్స్ బిల్డ్ ది పాత్ అనే అంశంపై, విద్యార్థులకు పెన్సిల్ స్కెచింగ్ పై పోటీలను నిర్వహించినట్లు, కళాశాల కరస్పాం డెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.మొయిద వేణుగోపాలరావు లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాలరావు మాట్లాడుతూ, విద్యార్థులు పెన్సిల్ స్కెచింగ్ ద్వారా, సాంకేతిక అంశాలను సామాన్య మానవునికి, సులువుగా అర్థ మయ్యే రీతిలో వివరించవచ్చని, తమ శక్తి యుక్తులను ప్రదర్శించడానికి, ఇది ఒక మంచి అవకాశమన్నారు. ఈ పెన్సిల్ స్కెచింగ్ పోటీలలో, 115మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారన్నారు.డాక్టర్ జి.ప్రసూన కన్వీనర్‌గా వ్యవహరించిన, ఈ పెన్సిల్ స్కెచింగ్ పోటీల కార్యక్రమం లో, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలన ముఖ్యమంత్రి జగన్ తోనే సాధ్యం: వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు



చీరాల, సెప్టెంబర్ 07, ప్రజాపాలన : ప్రజా సంక్షేమ పాలన, సంక్షేమ పథకాల సక్రమమైన అమలు, కేవలం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని, వైయస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు.చీరాల ఎన్.ఆర్.అండ్ పి.ఎం.హైస్కూ ల్ గ్రౌండ్స్‌లోని, ఓపెన్ ఎయిర్ థియేటర్లో జరిగిన వై.యస్.ఆర్ పింఛను పంపిణీ కార్యక్రమంలో, ఇన్చార్జ్ కరణం వెంకటేష్ పాల్గొని, లబ్ధి దారులకు పింఛన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ వెంకటేష్ మాట్లాడుతూ, సంక్షేమ పాలనకు మరో రూపమే వైసీపీ ప్రభుత్వ పాల న అని, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యమని, మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత, ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు,మల్లెల లలితరాజ శేఖర్, చీమకుర్తి బాలకృష్ణ, గుంటూరు ప్రభాకరరావు, పొత్తూరి సుబ్బయ్య, బత్తుల అనిల్, కంపా అరుణ్, మించాల సాంబశివరావు, గొట్టిపా టి ఎబినేజర్, కలవకూరి యానాదిరావు, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, శిఖా సురేష్, కోలా శివ, కళ్యాణం విజయ్ ప్రకాష్, సల్లూరి అనిల్, షేక్ రియాజ్, డొక్కా ప్రవీణ్, అన్నం సతీష్, కోడూరి ప్రసాద్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, మునిసిపల్ సిబ్బంది, లబ్ధిదారులు తదిత రులు పాల్గొన్నారు.

# దళిత ప్రజల ఆరోగ్యం పై సర్పంచ్ నిర్లక్ష్యం ఎందుకో?



కార్వేటినగరం మండలం( ప్రజా పాలన) ఆర్ కె వి బి పేట పంచాయతీ రాజుల కండిగ గ్రామంలోనీ ప్రజలు విష జ్వరాల బారిన పడి గత రెండు వారాలుగా ప్రభుత్వ ఆసుపత్రులకు క్యూ కడుతున్న పరిస్థితి నెలకొంది గ్రామంలో పంచాయతీ అధికారులు సకాలంలో పారిశుద్ధ్య పనులు చేపట్టక నిర్లక్ష్యం చేయడం వలనే దోమలు బెడదా ఎక్కువ అవ్వడంతో ప్రజలు విష జ్వరం, కీళ్లనొప్పులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి రాజుల కండ్రిగ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామంలో ప్రతి వీధిలో కీళ్ల నొప్పులతో, విష జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య పనులు సరిగా చేపట్టకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయం పైన మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి గోపీనాథ్ ను వివరణ కోరగా రాజుల కండ్రిగ గ్రామం ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్న విషయం తెలిసిన తర్వాత మెడికల్ క్యాంపులు, శానిటేషన్ పనులను చేపట్టామని, గ్రామంలో ప్రజలు ఎక్కువగా కీళ్ల నొప్పులతో ఆర్ఎంపీ డాక్టర్ల వద్దకు వెళ్లి పరీక్షలు చేయించుకోవడం వల్ల ఆర్ఎంపీ డాక్టర్లు రోగులకు ఎక్కువ మోతాదు మందులు ఇవ్వడం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. పల్లెలోని ప్రజలు వీలైనంతవరకు ప్రభుత్వ ఆసుపత్రిలోనే చికిత్స తీసుకుంటే అనారోగ్యానికి గురికాకుండా ఉంటారని తెలిపారు. ఆర్.ఎం.పి డాక్టర్ల లు రోగుల మెప్పు పొందడానికి అధిక మోతాదు మందులు ఇవ్వడం వల్ల గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులకు ప్రజలు బాధితులుగా అవుతారని తెలిపారు. ఆరోగ్యశాఖ, మండల అధికారులు వెంటనే స్పందించి గ్రామాన్ని సందర్శించి, తాగునీటి పరీక్షలు చేసి రోగాల బారిన పడకుండా ప్రజల ప్రాణాలు కాపాడాలని దళిత వాడప్రజలుకోరుతున్నారు.

# మరోసారి హెూంమంత్రి వనితపై గళమెత్తిన వైసీపీ అసమ్మతి వర్గం

కాకినాడ : మరోసారి హెూం మంత్రి తానేటి వనితపై వైసీపీ అసమ్మతి వర్గం గళమెత్తింది. తానేటి వనిత వద్దు జగనన్న ముద్దు - కార్యకర్తలు రక్తం తాగిన వారు వద్దు అని సోషల్ మీడియాలో దొమ్మేరు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త చిన్నం హరిబాబు పోస్ట్ చేశారు. దీంతో సోషల్ మీడియాలో వర్గాలను రెచ్చగొట్టినందుకుగాను.. చిన్నం హరిబాబును పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీస్ స్టేషన్ వద్దకు మంత్రి వ్యతిరేక వర్గం చేరుకుంది. మాలలను చిన్నచూపు చూస్తున్నారని ఆందోళనకు దిగింది. పోలీస్ స్టేషన్‌కు మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, మాజీ ఎంపీ హరీష్ కుమార్ చేరుకున్నారు. నాయకులు ఈ విషయమై డీఎస్పీతో చర్చించారు.

# క్రమం తప్పకుండా పోషకాహారాన్ని అందించాలి: జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కె.ఉమ





వేటపాలెం, సెప్టెంబర్ 07, ప్రజాపాలన : గర్భవతులలకు, బాలింతలకు, అంగన్‌వాడి కార్యకర్తలు క్రమం తప్పకుండా, ఇంటి వద్దకు పోషకాహారాన్ని అందించాలని, బాపట్ల జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.ఉమ పిలుపునిచ్చారు. వేటపాలెం రోటరీ క్లబ్ ఆధ్వ ర్యంలో, పోషకాహార మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారు లకు, 10గంటలలోపు కోడిగుడ్డును అందించాలన్నారు. గర్భిణీ స్త్రీలు ప్రసవించిన వెంటనే, ముర్రుపాలను చిన్నారికి అందించాలన్నారు. అదే చిన్నారికి అందించే తొలి టీకా అని వివరించారు. వేటపాలెం పి.హెచ్.సి. వైద్యులు డాక్టర్ బాలరాజు మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా, చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు, పోషకాహారాన్ని అందించాలన్నారు. ఎవరైనా అస్వస్థతకు గురైతే, ప్రాథమిక ఆరోగ్య కేం ద్రానికి తీసుకొని రావాలన్నారు.అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న చిన్నారులకు, వైద్య పరీక్షలు నిర్వహించేందుకు, ఎల్లవేళలా అందుబాటులో ఉంటా మన్నా రు. ఈ సందర్భంగా వెల్ బేబీ షో నిర్వహించారు. సిరిచందన రియల్ ఎస్టేట్ వారు బహుమతులను అందజేశారు. వేటపాలెం ప్రాజె క్టు పరిధిలోని, అంగన్వాడీ కార్యకర్తలు,చిరు ధాన్యాలతో తయారు చేసిన పదార్థాల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. సమావేశానికి హాజరైన అంద రికీ, చిరుధాన్యాలతో కూడిన పౌష్టికాహారాన్ని, రోటరీచాప్టర్ ప్రెసిడెంట్ గొల్లపూడి సీతారామ్ అందజేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బట్టా మోహనరావు, కార్యదర్శి ఏ.వి.సురేష్, చాప్టర్ ప్రెసిడెంట్ గొల్లపూడి సీతారామ్, కమ్యూనిటీహెల్త్ ఆఫీసర్ సుగుణరావు, ఐసిడిఎస్ సూప ర్వైజర్ సజ్జా.పుష్పవల్లి, రోటరీసభ్యులు బండారురాజేష్, గౌరాబత్తుని బాబూరావు, దోగుపర్తి సుబ్బారావు, అంగన్వాడీకార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ పాలనపై గవర్నర్ చర్యలు చేపట్టాలి



నూజివీడు, సెప్టెంబర్ 07, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనపై గవర్నర్ జోక్యం చేసుకొని తక్షణమే చర్యలు చేపట్టాలని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు అన్నారు. నూజివీడు పట్టణంలోని ఎన్టీఆర్ భవన్లో గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా వైసిపి కార్యకర్తలు కర్రలు, రాళ్లతో దాడులు చేసి అరాచకాలు సృష్టిస్తుంటే, టిడిపి నాయకులు, యువగళం వాలంటీర్లపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన కొనసాగిస్తూ, అన్ని వర్గాల ప్రజలను దోపిడీకి గురి చేస్తుంటే, నారా లోకేష్ పాదయాత్రతో ప్రజల నుండి అనూహ్యమైన స్పందన రావడం వలన వైసిపి శ్రేణులలో వణుకు ప్రారంభమైంది అన్నారు. రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్న జగన్ పాలనపై గవర్నర్ ప్రత్యేక దృష్టి సారించి, కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు త్వరలో గవర్నర్ను కలిసి వినతి పత్రం అందించనున్నట్లుగా తెలిపారు.

# తిరుపతి జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం..



తిరుపతి, సెప్టెంబర్ 07, (ప్రజాపాలన న్యూస్): తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శకమైన ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ వంటి అంశాలపై సమీక్షించారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పన లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, మెర్జింగ్ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ తరపున తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరు కాగా తెలుగుదేశం పార్టీ తరపున చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి హాజరు కాగా గుర్తింపు పొందిన వివిధ పార్టీల నుంచి నాయకులు హాజరయ్యారు.

## గోపిరెడ్డి యువసేన, హ్యాండ్స్ ఆఫ్ కంప్రెషన్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ గోపిరెడ్డి సుస్మితా రెడ్డి జన్మదిన వేడుకలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి.): డాక్టర్ గోపిరెడ్డి సుస్మితా రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన నరసరావుపేట పట్టణ గోపిరెడ్డి యువసేన అధ్యక్షుడు పంగులూరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని హెూం ఫర్ ఏజ్డ్ హాండ్స్ ఆఫ్ కంప్రెషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాధ శరణాలయంలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సతీమణి డాక్టర్ గోపిరెడ్డి సుస్మిత రెడ్డి జన్మదిన వేడుకలు వృద్ధులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వృద్ధులు మరియు పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పంగులూరు విజయ్ కుమార్, మల్లెల అశోక్ బాబు, నవ బాబు ఆనంద్ బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ రైతులు ఏటీఎం మోడల్ విధానంలో పంటలను సాగు చేయాలి

**పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే అమలకుమారి**



పల్నాడు జిల్లా నరసరావుపేట. సెప్టెంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి.): ప్రకృతి వ్యవసాయ సాగు చేస్తున్న రైతులు ఏటీఎం మోడల్ విధానంలో పంటలను సాగు చేయటం వలన రైతులకు ఖర్చు తగ్గి దిగుబడులు మరియు ఆదాయాలు సమకూరుస్తాయని పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే అమల కుమారి అన్నారు. గురువారం యడ్లపాడు మండలం చెంగిస్కాన్ పేట గ్రామంలోని నరసింహారావు వేసినటువంటి ఏటీఎం మోడల్, పంట పొలాన్ని పరిశీలించారు. ఒక ఎకరం పొలంలో ప్రధాన పంటగా ప్రతి పంట ప్రతి పంటతో పాటు మునగ, చిక్కుడు ,కంది, బంతి, వంగ సాగుచేస్తూ క్యారెట్ బీట్రూట్, ముల్లంగి పంటలతోపాటు అదే విధంగా పంటల మధ్య భాగంలో తోటకూర, పాలకూర చుక్కకూర, ఆకుకూరలు, మిరప బంతి ఆముదం గట్ల చుట్టు రక్షణ పంటగా జొన్న సజ్జ, అదేవిధంగా తీగజాతైన దోస ,బీర ,బెండ, చిక్కుడు టమాట, కంది పంటలను వేయడం జరిగిందని, ఒక్క పంట కాకుండా అనేక పంటలు వేసి సేంద్రియ పద్ధతుల్లో సాగు చేయటం వలన ఒక ఎకరం పొలంలోనే ఐదు ఎకరాలలో వచ్చే ఆదాయం, ఈ విధానంలో ఏ విధమైన రసాయనకేరువులు, రసాయనక పురుగు మందులు ఉపయోగించకుండా కేవలం ఆవు పేడ ఆవు మూత్రము ఉపయోగించి తయారు చేసినటువంటి ఘనజీవామృతము జీవామృతము కషాయాలు ఉపయోగించడం వల్ల రైతుకి పెట్టుబడి చాలా తక్కువ అవుతుంది మరియు రైతుకు సంవత్సరం పాటు పంట దిగుబడును తీసుకొని అధిక లాభాలు పొందవచ్చని రైతు తెలియపరిచారు. అంతేకాక ఈ విధానం వల్ల భూసారం పెరుగుతుందని ప్రకృతి పర్యావరణం పరిరక్షించబడుతుందని. రసాయనాల అవశేషాలు లేని పంటలు ఆహారంగా తీసుకోవడం ద్వారా మానవాళి ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా రైతు సోదరులందరూ ఈ పద్ధతుల్లో పంటలను సాగు చేసి అధిక లాభాలు పొందాలని ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో రసాయనాలు వీడి సేంద్రియ విధానంలో పంటలను సాగు చేస్తే రైతన్న కుటుంబాలు సంతోషంతో కళకళలాడుతారని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే అమల కుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ నరసింహారావు, డి పి పి భవాని గారు,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## జూడో యాత్ర నేటితో సంవత్సరం పూర్తి అధ్యక్షుడు గంట అంజిబాబు ఆధ్వర్యంలో పాదయాత్ర



బాపట్ల జిల్లా ప్రజపాలన 7కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ చేపట్టిన జూడో యాత్ర నేటితో సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంట అంజిబాబు ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మాజీ మంత్రి జేడి శీలం పాల్గొని బాపట్ల పట్టణంజి బి సి రోడ్డు లోనీ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నుండి జమ్ములపాలెం రోడ్ లో గల అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దోనేపూడి దేవరాజు కార్యాలయం అధ్యక్షుడు సాగరు ఎస్.వి.ఆర్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీత ఆనంద్ బెంజిమెన్ ను సన్మానించిన నరసరావుపేట బాప్టిస్ట్ చర్చి కమిటీ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 7 (ప్రజా పాలన ప్రతినిధి.) అవార్డు గ్రహీత ఆనంద్ బెంజివెన్ ను సన్మానించిన నరసరావుపేట బాప్టిస్ట్ చర్చి కమిటీ. గురువారం నరసరావుపేట పట్టణంలోని టౌన్ బాప్తి చర్చిలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నరసరావుపేట బాప్టిస్ట్ చర్చి కోశాధికారి మరియు హాండ్స్ ఆఫ్ కంపారిజన్ స్వచ్ఛంద సేవా సంస్థ యొక్క ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అయినటువంటి తెలగలపూడి ఆనంద్ బెంజిమెన్ యొక్క సేవలను గుర్తించి ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ మరియు నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సమక్షంలో పలనాడు జిల్లా ఇన్చార్జి అలాగే రాష్ట్ర మంత్రి అయినటువంటి నాగేశ్వరరావు చేతుల మీదగా తెలగలపూడి ఆనంద బెంజిమెన్ కి ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగినది. తెలగలపూడి ఆనంద్ బెంజిమెన్ హాండ్స్ ఆఫ్ కంపారిజన్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఎయిడ్స్ బారిన పడినటువంటి పిల్లలకు పౌష్టికమైనటువంటి ఆహారము అందించుట మరియు వారికి చదువును నేర్పించుట, అలాగే స్త్రీలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసి వారికి టైలరింగ్ నందు సంపూర్ణ అవగాహన కలిగేటట్టుగా టైలరింగ్ కోచింగ్ ఇప్పించుట మరియు వృద్ధాశ్రమమును ఏర్పాటు చేసి వృద్ధులను తమ ఆశ్రమం నందు వారికి ఉచితమైనటువంటి భోజనము వసతి మరియు మెడికల్ వంటి చెకప్ లు చేయించి వారిని ఆరోగ్యవంతులుగా ఉంచుట ఎలా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ వేడుకల నందు తెలకలపూడి ఆనంద్ బెంజిమెన్ కి ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టౌన్ బాప్టిస్ట్ చర్చి ఎగ్జిక్యూటివ్ కమిటీ వారు తెలగలపూడి ఆనంద బెంజిమెన్ ని ఘనంగా సన్మానించటం జరిగినది. ఈ కార్యక్రమమునందు బాప్టిస్ట్ చర్చి ప్రెసిడెంట్ పంగులూరి విజయ కుమార్ మరియు కార్యవర్గం అయినటువంటి నూనె గురవయ్య , జంగాల నవ బాబు , కంచర్ల హిమాలయాలు , రాజేంద్రప్రసాద్ , చర్చి పాస్టర్ రెవరెండ్ మున్నంగి ఎలిషా , తెలగలపూడి ఆనంద్ బెంజిమెన్ గురించి ప్రార్థించి వీరు భవిష్యత్తులో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయుటకు ఆ దేవాదిదేవుడు ఇతనికి మంచి ఆరోగ్యాన్ని మంచి తెలివిని ఇవ్వాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సంఘ కమిటీ వారు పాల్గొన్నారు.

## రవీంద్ర భారతి పాఠశాలలో అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 6: విశాఖపట్టణం జిల్లా ఆనందపురం మండలం వెల్లంకి లో గల రవీంద్ర భారతి పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిట్టి కన్నయ్యలు,చిన్నారి గోపికలు వేషధారణలతో విద్యార్థులు సందడి చేశారు. పాఠశాల ఆవరణ అంతటా బృందావనాన్ని మైమరిపించేలా అలంకరించారు. కార్యక్రమంలో భాగంగా రాధాకృష్ణుల ప్రతిమలకు ఉయ్యాలలూపి వేడుకను ప్రారంభించారు. పాఠశాలలో ఉట్టిమహెూత్సవంలో భాగంగా ఉట్టిని కొట్టేందుకు పాఠశాల చిన్నారులు ఎంతో పోటీపడ్డారు. భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతి వ్రతంగా ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం, కురుక్షేత్రంలో సువర్ణదానం చేసిన ఫలం దక్కుతుందని బ్రహ్మాండ పురాణం చెప్పిందని ,కలియుగంలో కల్మషాల్ని హరించి, పుణ్యాల్ని ప్రసాదించే పర్వదినం ఈ కృష్ణాష్టమి అని ,దుష్టశిక్షణ.. శిష్ట రక్షణ... అన్న గీతోపదేశంతో మానవాళికి దిశనిర్దేశం చేసిన కృష్ణభగవానుడు మహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపించిన మార్గదర్శి ఆయన అని తెలియజేస్తూ రవీంద్రభారతి పాఠశాలల చైర్మన్ యం.యెస్.మణి కృష్ణాష్టమి శుభాకాంక్షలను తెలియజేసారు.భాగవతం మన సంస్కృతి సాంప్రదాయాల ద్వారా విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ వేడుకలు అద్దం పడతాయని తెలుపుతూ, చిన్నారులకు చిలిపికృష్ణుడుగా,తల్లుల కు బాలకృష్ణుడుగా,పెద్దలకు గీతాకారునిగా శ్రీకృష్ణుడు మనందరికీ ధర్మ సందేశాన్ని అందించారని ఉత్తరాంధ్ర రవీంద్రభారతి పాఠశాలల ఇన్చార్జ్ ఎన్.వెంకటేష్ తెలిపారు. ద్వాపరయుగంలో జన్మించిన కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే ఆయన్ను అందరూ తమ ఇష్టదైవంగా కొలుస్తున్నారు. వివిధ రూపాల్లో, సంప్రదాయాలతో భక్తిప్రపత్తులతో కృష్ణుడిని కొలుస్తున్న ఆయా రాష్ట్రాల వారి సంప్రదాయాలు మన భారతీయ సంస్కృతికి విలక్షణమైన అందాన్ని తెస్తాయి అని పాఠశాల ప్రిన్సిపాల్ అన్నారు .విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు శ్రీకృష్ణుని చెరసాలలో జననం అనే నాటక ఘట్టం, శ్రీకృష్ణుని బాల్య క్రీడలు ఎంతో కనువిందు చేసాయి. ఇంత గొప్ప వేడుకను నిర్వహించిన పాఠశాల యాజమాన్యానికి విద్యార్థులు,తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమములో విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మరో సారి తెలంగాణ లో సత్తా చాటిన మన జిల్లా వాసి..



మచిలీపట్నం టౌన్ సెప్టెంబర్ 07 ప్రజాపాలన ప్రజల ప్రాణాలకోసం అహర్నిశలు కష్టపడే డాక్టర్స్ కు ప్రతిష్టాత్మకంగా అందించే అవార్డుల ప్రదానోత్సవం లో భాగంగా ఉన్నతమైన స్థానాలలో రాణిస్తున్న వారు అందరి నీ ఒకచోట కలిపి వారికి అవార్డులను అందించే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు గాను హై 9 బెస్ట్ ఈవెంట్ ఆర్గనైజర్ అవార్డును మాజీ సుప్రీం కోర్టు జడ్జి ఎన్.వెంకట రమణ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు మన జిల్లా వాసి ముత్యాల. రవి కిరణ్....ఈ కార్యక్రమంలో తెలంగాణ చుట్టుప్రక్కల ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యం కోసం పాటుపడిన వైద్యులకు 6 నెలలకు ఒకసారి హై 9 సంస్థ అందించే అవార్డుల ప్రదానోత్సవం లో పాల్గొన్న వైద్యుల కు జడ్జి చేతుల మీదుగా అవార్డులను అందించారు...

## రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానివ్వటం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

**డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి.): బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట మండలం పెద్ద రెడ్డి పాలెం గ్రామం నందు పర్యటించిన నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబు గారు ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని



వర్గాల ప్రజల భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్తు,తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యం అన్నారు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలు గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి గ్రామ ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి, యూనిట్ ఇన్చార్జి, బూత్ కన్వీనర్లు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామవరం లో న్యూ ట్రెండింగ్ యూత్ ఆధ్వర్యంలో 30 మంది రక్తదానం

భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 6:విశాఖపట్టం ఆనందపురం మండలం రామవరం గ్రామంలో నమ్మి జగదీష్ మొదటి



వర్థంతి సందర్భంగా వారి మిత్రులుఅందరూ న్యూ ట్రెండింగ్ యూత్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంలో ముప్పై మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి జగదీష్ పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ రక్తదానంశిబిరంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర సీ ఈసీ సభ్యులు కాకర్లపూడి శ్రీకాంత్ రాజు , ఎంపీటీసీ గొలగానికృష్ణ , సర్పంచ్ వై పైడిరాజు, గ్రామ పెద్దలు. యువకులు రక్తదానం చైతన్య కర్త వినోద్ బాలు చత్రపతి శివాజీ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, న్యూ ట్రెండింగ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు

# నిరుద్యోగులను మోసం చేస్తున్న జిల్లా అధికారులు

## పత్రిక ప్రకటన లేకుండా జాబ్ మేళాలు నిర్వహణ

## అధికారుల తీరుపై కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్న నిరుద్యోగులు

మచిలీపట్నం సెప్టెంబర్ 07 ప్రజా పాలన :వేలాదిమంది నిరుద్యోగులను మోసం చేస్తున్న కృష్ణాజిల్లా ఉపాధి కార్యాలయ అధికారులు, సమాచార శాఖ సిబ్బంది. మచిలీ పట్నం గురువారం కృష్ణాజిల్లా ఉపాధి కార్యాలయ అధికారులను, కృష్ణాజిల్లా నమాచార శాఖ అధికారులను పలువురు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రతి సంవత్సరం డిగ్రీ, పిజీలు చేత పట్టుకొని పొట్టకూటి కోసం నిరుపేద, మధ్య తరగతికి చెందిన యువత ఉద్యోగ, ఉపాధి కోసం ఎదురుచూస్తూ ఉంటుంది. ఇటీవల కాలంలో ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్స్ చాలా తక్కువగా రావడంతో చదువుకున్న యువత ఉద్యోగ ఉపాధి కోసం వేయికళ్లతో ఎదురు చూస్తూ ఉంటున్నారు. ఇలాంటి సందర్భంలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సీడప్ సంస్థలు కలిసి ఉమ్మడిగా జాబ్ మేళాలు నిర్వహిస్తూ ప్రైవేటు ఉద్యోగాల నియామకాలు చేపడుతున్నారు. కృష్ణా జిల్లా ఉపాధి అధికారులు ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడప్ సంస్థలు నిర్వహిస్తున్న జాబ్ మేళాకి తూతూ పొడుస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్నారు. జిల్లా ఉపాధి అధికారి పనితీరును కృష్ణాజిల్లా సమాచార కార్యాలయ సిబ్బంది విషయ పరిజ్ఞానం లేక దీనిని ప్రోత్సహిస్తున్నారు. సేకరించిన వివరాల ప్రకారం నిన్న మంగళవారం నాడు విజయవాడ ఉపాధి కార్యాలయం నందు జాబ్ మేళా నిర్వహించారు. జాబ్ మేళాకు సంబంధించిన ఎటువంటి పత్రిక ప్రకటన ముందు రోజు కృష్ణాజిల్లా లో ఇవ్వలేదు. మంగళవారం జాబ్ మేళా అనంతరం సాయంత్రం 5గంటల 52 నిమిషాలకు కృష్ణా జిల్లా సమాచార శాఖ సిబ్బంది పత్రికా ప్రకటన ఇచ్చారు. (నక్క పోయాక బొక్క పూడ్చుడం అనే నానుడి) ఇది నిరుద్యోగ పాలిట శాపంగా మారింది. జిల్లా సమాచార శాఖ అధికారులు విలేకరుల కోసం ఏర్పాటుచేసిన వాట్సాప్ గ్రూపులో విషయ పరిజ్ఞానం లేక పత్రికా ప్రకటనలో కనీసం తేదీలు చూడకుండా తప్పుల తడకతో పత్రికా ప్రకటనలు ఇస్తున్నారు. అటెండర్ స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారి వరకు వాట్సాప్ గ్రూప్ కి అడ్మిన్ గా వ్యవహరించడం దీనికి కారణమా? క్రింది స్థాయి ఉద్యోగులతో కూడా పత్రిక ప్రకటన ఇప్పిస్తే మమ్మల్ని ఎవరు అడిగేది అని ధీమానా? అని కొంతమంది సీనియర్ పాత్రికేయులు ప్రశ్నిస్తున్నారు? చాలామంది యువతి యువకులు ఉపాధి ఉద్యోగల కోసం ఎదురు చూస్తూ ఉన్నారు. పత్రిక ప్రకటన ఇవ్వకుండా వ్యవహరించడం కృష్ణా జిల్లా ఉపాధి కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యమా? లేక సమాచార శాఖ నిర్లక్ష్యమా అనేది మిలియన్ డాలర్ ప్రశ్నగా ఉంది. కృష్ణా జిల్లా నిరుద్యోగుల పట్ల అధికారులు వ్యవహరించిన తీరు చాలామంది నిరుద్యోగులకు శాపంగా మారింది. జాబ్ మేళా నిర్వహించే రెండు రోజులముందు లేక ఒక్క రోజు ముందు పత్రిక ప్రకటన ఇస్తే చాలామంది నిరుద్యోగులు జిల్లా నుంచి హాజరయ్యేవారు పూర్తిగా సద్వినియోగం చేసుకునేవారు. జాబ్ మేళాలో నిర్వహించే అధికారులు ముందు రోజు ఎటువంటి పత్రిక ప్రకటన ఇవ్వకుండా తూ తూ మంత్రంగా జాబ్ మేళా నిర్వహించడంపై యువతీ యువకులు అధికారుల ప్రవర్తనపై ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది నిరుద్యోగులు విద్యార్థి సంఘాలతో కలిసి ఉపాధి అధికారులపై, సమాచార శాఖ అధికారులపై కలెక్టర్ కు ఫిర్యాదు చేయటానికి సమాఖ్యమయ్యారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి ఉపాధి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతీ యువకులకు జాబ్ మేళా నిర్వహించే రెండు రోజుల ముందే పత్రికా ప్రకటన ఇవ్వాలని జాబ్ మేళాలకు వీలైనంత ప్రచారం పత్రికల ద్వారా చెయ్యాలని కోరుతున్నారు. నిరుద్యోగ యువతీ యువకులు కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే కలెక్టర్ ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి అని మేధావులు అంటున్నారు.

# పల్నాడు జిల్లా పరిధిలోని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ సరిహద్దు ప్రాంతాల పద్ధతుల కొరకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం

## పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఐపీఎస్





పల్నాడు జిల్లా బ్యూరో. సెప్టెంబర్ 7 (ప్రజా పాలన ప్రతినిధి.): పల్నాడు జిల్లా పరిధిలోని ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ సరిహద్దు ప్రాంతాల భద్రత కొరకు పూర్తి సహాయం,సహకారాలు అందిస్తాం - పల్నాడు జిల్లా ఎస్పీ వై. రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు - 2023లి దృష్ట్యా నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన లిఅంతరాష్ట్ర సరిహద్దు జిల్లాల సహకార సమావేశంలి లో పాల్గొన్న ఎస్పీ .నల్గొండ జిల్లా ఎస్పీ శ్రీమతి.అపూర్వ రావ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు పోలీస్ స్టేషన్ల ఎస్సైలు,సీఐలు మరియు సబ్ డివిజనల్ పోలీస్ అధికారులతో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రానున్న తెలంగాణ సార్వత్రిక ఎన్నికలు -2023 దృష్ట్యా పల్నాడు జిల్లా పరిధిలోని తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సరిహద్దుగా గల పోలీస్ స్టేషన్ల పరిధిలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలలో భాగంగా సరిహద్దు ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరోధించడానికి ప్రస్తుతం ఉన్న చెక్ పోస్ట్ లను మరింత కట్టుదిట్టం చేయడం,అవసరం అయిన ప్రాంతాల్లో నూతన చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం వంటి విషయాల గురించి కూలంకషంగా చర్చించినారు. కృష్ణానది పరివాహక ప్రాంతంలో నది ద్వారా అక్రమ రవాణా సాగించే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని, అటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించినారు. ప్రతి చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు క్షుణ్ణంగా జరిగే విధంగా తగినంతమంది పోలీసు అధికారులను మరియు సిబ్బందిని నియమించి సరిహద్దు పోలీస్స్టేషన్ల వారు సమన్వయం చేసుకునే విధంగా మార్గ నిర్దేశం చేసినారు. సరిహద్దు ప్రాంతాల్లోనీ పోలీస్ స్టేషన్ల అధికారులు మంచి సత్సంబంధాలు కలిగి, తమకు అందిన సమాచారాన్ని తమ సరిహద్దులో ఉన్న అధికారులకు చేరవేసేలాగున ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సమావేశంలో సూచించారు. సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న పోలీసు అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఏవైనా సంఘటన జరిగినట్లయితే వెంటనే ఉన్నతాధికారులకు చేరవేయాలని తెలిపినారు. నగదు మరియు మద్యం వంటి వాటిని అక్రమ రవాణా చేయడం మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కు పాద మోపాలని ఈ సందర్భంగా పోలీసు అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి తో పాటు నల్గొండ జిల్లా ఎస్పీ శ్రీమతి అపూర్వ ఐవిఎన్ , సూర్యాపేట ఎస్పి రాజేంద్రప్రసాద్ ఐపీఎస్ , సత్తెనపల్లి డిఎస్పి ఆదినారాయణ , గురజాల డిఎస్పి పల్లపు రాజు ఇతర డిఎస్పీలు,సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల వేడుకోలు దీక్షను జయప్రదం చేద్దాం



గోనెగండ్ల ప్రజాపాలన ప్రతినిధి : మండల జాయింట్ యాక్షన్ కమిటీ (సమగ్ర శిక్ష)గోనెగండ్ల ఆధ్వర్యంలో స్థానిక కస్తూరిబా బాలికల పాఠశాల నందు సమావేశం నిర్వహించడమైనది. సెప్టెంబర్ 10వ తేదీన కర్నూలు నందు వేడుకోలు దీక్ష ను నిర్వహిస్తున్నందున సమగ్ర శిక్షలో పనిచేసే అన్ని రకాల ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో హాజరై న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాల అమలు,యమ్ టి యస్ అమలు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, ఈ పి యఫ్,డి ఏ,ఈ యస్ ఐ సౌకర్యాలు మరియు రిటర్మెంట్ అయిన ఉద్యోగుల గ్రాటివిటీ 10 లక్షల వరకు పెంపుదల చేసి మంజూరు చేయాలని ప్రధానంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పుల్లన్న, రవికుమార్, గోవిందరాజులు, కవిత స్రవంతి, మంజుల ,ఉషారాణి ,హసీనా ,రమాదేవి ప్రమీల, మైమున్న, విజయరాయిరెడ్డి, ఉమా సుభాషిని నాగరత్నమ్మ, మెహర్ ఉన్నిసా తదితరులు పాల్గొన్నారు..

## ఈనెల 9న రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ నియామక ఎన్నికలు



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి : ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఉసేన్ సాబ్ , ప్రధాన కార్యదర్శి తురెగల్ నజీర్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించి ప్రసంగిస్తూ ఈ నెల 09న విజయవాడలో రాష్ట్ర ముతవల్లిల కోట కింద జరుగు రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ నియామకానికి జరుగు ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాకా మంత్రి అంజద్ బాషా కడప, కర్నూలు, అనంతపురం నగరాలకు వచ్చి ముతవల్లిలతో సమావేశం నిర్వహించి షేక్ ఖాజా కు మద్దతుగా తప్పనిసరిగా ఓటు వేయాలని ఇతరులకు ఓటు వేస్తె మాకు తెలిసిపోతుందని వారిని ముతవల్లి పదవి నుండి తొలగిస్తామని బెదిరించడం అంజద్ బాషా నిరంకుశత్వానికి నిదర్శనం అని పేర్కొన్నారు. మీరు మైనారిటీ శాఖా మంత్రిగా ఉండి మైనారిటీలకు ఏమి చేశారో, ఏమి సాధించారో చెప్తే బాగుంటుందని పేర్కొన్నారు. అసెంబ్లీలో మైనారిటీలకు సబ్ ప్లాన్ కింద 8 వేల కోట్ల రూపాయలు మంజూరు చేస్తామని చెప్పి ఇంతవరకు కనీసం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. మైనారిటీ లకు జనాభా ప్రాతిపదికన 8.8% నిధులు కేటాయిస్తామని చెప్పి ఇప్పటికి కనీసం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని మండిపడ్డారు. ఇది మంచి పద్దతి కాదు అని మీకు కాలం దగ్గర పడిందని మంచి చేయాలి అనుకుంటే చేయండి అంతే కానీ బెదిరించడాలు మానండి రాబోయే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదు అని ఇందు వెంట హెచ్చరించారు.

## ప్రైవేట్,కార్పొరేట్ స్కూళ్ల ఫిజుల దోపిడిపై విచారణ చేపట్టని ఎం.ఈ.ఓ ని సస్పెండ్ చేయాలి




ఆదోని ప్రజాపాలన ప్రతినిధి :రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్ (ఆర్ పి యస్ యఫ్) ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలోని ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో జరుగుతున్న అధిక ఫీజుల గురించి విచారణ చేపట్టకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ఎం.ఈ.ఓ గారిని సస్పెండ్ చేయాలని ఐదు సార్లు స్పందనలో వినతిపత్రాన్ని అందజేసినా ఇప్పటి వరకు స్కూళ్లను సందర్శించిందిలేదు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించాలని కోరారు.రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్(ఆర్ పి యస్ యఫ్) డివిజన్ సహాయ కార్యదర్శి హరికృష్ణ ఆదోని ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా పుస్తకాలను అముతున్నారని నర్సరీ నుండి పదవ తరగతి వరకు 20 వేల నుండి 90 వేల వరకు అనేక సెక్షన్ల పేరుతో దండుకుంటున్నారని అన్నారు.ఆదోనిలోని ప్రైవేట్,కార్పొరేట్ స్కూళ్ళయిన అక్షర శ్రీ,నేషనల్ స్కూల్,నారాయణ, చైతన్య, భాష్యం,శరదానికేతన్,అమరావతి స్కూళ్లలో జరుగుతున్న ఫీజుల దోపీడీకి వత్తాసు పలికి ఏ ఒక్కరోజు సందర్శించకుండా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు.ఇప్పటికైనా ఈ స్కూళ్లను స్వయానా సబ్ కలెక్టర్ అభిషేక్ సందర్శించి ఎం.ఈ.ఓ పై చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే ప్రభుత్వ నియమనిబంధనలు ప్రకారం ఫీజుల పట్టిక ప్రతి స్కూలులో ఏర్పాటు చేసే విధంగా చూడాలని అని అన్నారు. లేని యెడల రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్ (ఆర్ పి యస్ యఫ్) ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మహేష్,పవన్, రాము,విష్ణు,మోహన్,వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్20 జావలిన్ త్రో షాట్ పుట్టుమొదటి స్థానంలో నిలిచిన జంగం సిద్దార్థ



బాపట్ల జిల్లా ప్రజపాలన 7: గుంటూరు బ్రంహానంద రెడ్డి స్టేడియంలో 31- 31-8-23 తేదిన జిల్లా అథ్లెటిక్ మీట్ జరిగినది. ఈమిట్ కు జిల్లా నలుమూలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ క్రీడలను బాపట్ల జిల్లా కొండుభొట్లపాలెం గ్రామానికి చెందిన జంగం సిద్దార్థ పాల్గొని అండర్-20 విభాగం లో జావలిన్ త్రో మరియు షాట్ పుట్ . ఈ రెండు క్రీడాంశాల్లో మొదటి స్థానంలో నిలిచీ ఈ నెల అనగా 21-09-23 తేదిన ఏలూరు లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిల్ పోటీలకు ఎంపిన - అయినాడు.ఈరోజు గ్రామానికి విచ్చేసినప్రభుత్వ చీఫ్ విప్ మరియు %వీ.వా. జ% గారైన డా ఉమ్మరెడ్డి,
వెంకటేశ్వర్లు ని జంగం సిద్ధర్ కలసి ఆయన యొక్క ఆ సీసు లు తీసుకోవటం జరిగినది. ఈ సందర్భంగా డా.ఉమ్మరెడ్డిమాట్లాడుతూ ఎంతో మంది జాతీయ స్థాయి క్రీడాకారులును అందించిన గ్రామం మన కొండు బొట్లు పాలెం నీవు కూడా జాతీయస్థాయిలో రాణించి. మన గ్రామనికి ఇంకా మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు.కాగా జంగంసిద్ధార్థ తండ్రి జంగం రాజు. కొండుభొట్ల పాలెం మాజీ సర్పంచ్ %. జ.ా% నాయకులు.తల్లి జంగం భాగ్యలక్ష్మి అంగన్ వాడీ టీచర్ గాపసిచేస్తున్నారు.ఈ కార్యక్రమంలో %చీ.జ.ఎ%. రామారావు పల్లప్రోలు శంకర్,మామిడాల ఆదిశేషు పెద్ది - హరిబాబు పర్వతిరెడ్డి శ్రీనివాస రావు ఉమ్మారెడ్డి రామాంజనేయులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## మానవత్వ హృదయాలతో స్పందించి ఆపదలో ఉన్న చిన్నారి వైద్య చికిత్స నిమిత్తం సహాయం: జగ్గంపేట



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :జగ్గంపేట మండలం గుర్రప్పాలెం గ్రామానికి చెందిన 9 సంవత్సరాలు చిట్టితల్లి కంచుమర్తి లీలా శ్రీరాధా శివాత్మిక పుట్టుకతోనే వెన్నుముక వద్ద కుడి, ఎడమ రెండు డిస్కులు పాడైపోయిన కారణంగా పాప నిలబడలేక కూర్చోలేక చాలా బాధపడుతున్న తరుణంలో పాప తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు ఆపరేషన్ చేయాలి చాలా క్రిటికల్ పొజిషన్లో ఉంది పాప పరిస్థితి దీనికి సంబంధించి నాలుగైదు లక్షల వరకు ఆపరేషన్ కి ఖర్చు అవుతుందని చెప్పగా తల్లిదండ్రులు పాపకి అంత మొత్తంలో ఆపరేషన్ చేయించలేని పరిస్థితిలో పాప తల్లిదండ్రులు సహాయం కోసం జగ్గంపేట నేదూరి గణేష్ గారిని సహాయం అడగటం జరిగింది, ఆయన వెంటనే స్పందించి నాయకులకు ,పెద్దలకు, ఫ్రెండ్స్ కి ఈ విషయం తెలియజేసి సహాయం అడగటం జరిగింది,అలాగే జగ్గంపేట హెల్పింగ్ హాండ్స్ గ్రూపుకి పాప యొక్క పరిస్థితిని తెలియజేసి సహాయం అర్థించగా వారు సోషల్ మీడియా ద్వారా సహాయం కోరారు, సహాయం చేసే వారు కొంతమంది తల్లిదండ్రులకు నేరుగా డబ్బులు ఫోన్ పే, ద్వారా వేయడం జరిగింది, ఇలాగే నేదూరి గణేష్ గారు బాధ్యత తీసుకొని కలెక్ట్ చేసిన అమౌంట్ మొత్తం సుమారు లి104651రూపాయిలులి నగదును చిన్నారి ఆపరేషన్ నిమిత్తం ఈ రోజు పెద్దలు జగ్గంపేట జడ్పిటిసి సభ్యులు శ్రీ ఒమ్మి రఘురామ్ ,ఎంపిటిసి గోలపల్లి శ్రీను, రుచి దాబా నాగేంద్ర గారు,బోండా రాజేష్.జగ్గంపేట టౌన్ ప్రెసిడెంట్ కాపవరపు ప్రసాద్, జగ్గంపేట సేవాదళ్ కన్వీనర్ కిలపర్తి వీరబాబు,జగ్గంపేట అంబేద్కర్ వాది నీలపల్లి అప్పారావు మరియు ఇతర నాయకులు చేతుల మీదుగా చిన్నారి తల్లికి ఈ మొత్తమును అందించడం జరిగింది. అలాగే పాప త్వరగా కోలుకుని ఆయురారోగ్యాలతో చిరకాలం జీవించాలని హెల్పింగ్ హాండ్స్ వారందరూ దీవెనలు అందించడం జరిగింది.

## అంబటి రాంబాబు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి




సత్తెనపల్లి నియోజకవర్గం : నకరికల్లు మండలం నకరికల్లు గ్రామంలోని మెయిన్ రోడ్డులోని హుస్సేన్ హాస్పిటల్ వద్దనుండి శివయ్య తండా వెళ్లే మార్గంలోని సిమెంట్ రోడ్డు వేస్తా అని స్థానిక గ్రామస్తులకు మాట ఇచ్చి మాట తప్పిన అంబటి రాంబాబు గారు ఎన్నికల హామీలో భాగంగా చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలంటూ నకరికల్లులో నిరాహారదీక్షకు దిగిన జనసేనపార్టీ నకరికల్లు మండల అధ్యక్షురాలు తాడువాయి లక్ష్మీ గారికి నకరికల్లు గ్రామస్తులు సంపూర్ణ మద్దతుని, సంఘీభావాన్ని తెలియపరిచారు.స్థానిక ప్రజల పక్షాన నెల రోజుల క్రితమే ముందస్తుగా సదరు రోడ్డు నిర్మాణం చేపట్టాలని లేని పక్షంలో ఆమరణ నిరాహారదీక్షకు దిగుతానని అల్టిమేటం ఇచ్చిన లక్ష్మీ ఈరోజు దీక్షకు దిగడం జరిగింది. సమంజసమైన ఆమె డిమాండుని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కూడా అంబటి రాంబాబు గారు తక్షణమే పరిశీలించి పరిష్కరించవలసిందిగా జనసేనపార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ కార్యక్రమానికి సంఘీభావంగా సత్తెనపల్లి రూరల్ మండల అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, ఎస్సీ నాయకులు చిలక పూర్ణ, నకరికల్లు గ్రామ సీనియర్ నాయకులు కాసా రామకృష్ణ, మిర్యాల జగన్, మిరియాల రాజ్యలక్ష్మి, తోట శ్రీను, షేక్ సైదయ్య, మండల వైస్ ప్రెసిడెంట్ షేక్ రఫీ, కుంకలగుంట ఎనిమిదో వార్డు నెంబర్ మిద్దెం మహాలక్ష్మి, మిథెం లక్ష్మీనారాయణ మండల జనసైనికులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ స్కిల్ యూనివర్సిటీ సందర్శన



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపణ్యాభివృద్ధి సంస్థ మేనేజిగ్ డైరెక్టర్ వి వినోద్ కుమార్ ఐఏఎస్ వారి ఆదేశాల మేరకు గురువారం గోపీనాథ్ బృథం హర్యానా రాష్ట్రం లో ఉన్న విశ్వకర్మ స్కిల్ యూనివర్సిటీ నిలి సందర్శన చేయటం జరిగింది. ఈ బృథం డా రాజ్ నెహ్రూ, వైస్ ఛాన్సలర్, విశ్వకర్మ స్కిల్ యూనివర్సిటీ మరియు డీన్ అకాడమిక్స్ డా. రాథోర్ వారి బృద్ధం తో కలిసి వారు నిర్వహిస్తున్న స్కిల్ ప్రోగ్రామ్ ల గురంచి మరియు వారు నిర్వహిస్తున్న స్కూల్ నుంచి కాలేజీ లెవెల్ వరుకు స్కిల్ ప్రోగ్రామ్స్ గురించి వివరించడం జరిగింది. విశ్వకర్మ యూనివర్సిటీ సందర్శనలో భాగం గా, వ్యవసాయ రంగంలో వారు అమలు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సెస్ ని సందర్శించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లో రానున్నటువంటి యూనివర్సిటీ కి అవసరమైన సహాయ సహకారములు అందించడనికి వీసీ సంశిద్ధాత్త వ్యక్తం చెయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపీనాథ్, జనరల్ మేనేజర్ - తాడేపల్లి, ప్రణయ్, DSDO - గుంటూరు, కె సంజీవ రావు- DSDO పల్నాడు, గుణ శేఖర్ రెడ్డి- DSDO చిత్తూరు మరియు ఆనంద్ రాజ్ కుమార్ DSDO - అనంతపురం జిల్లా కు సంబంధించిన అధికారులు పాలుగొన్నరు.

## నిరుద్యోగులను మోసం చేస్తున్నప్రభుత్వాలు ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయాలి: డి యస్ యఫ్




ఆదోని ప్రజాపాలన ప్రతినిధి :నిరుద్యోగులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసగిస్తున్నాయని అలాగే ప్రభుత్వాలకు సరైన విధానాలు లేకపోవడం వల్ల నిరుద్యోగం భారీగా పెరిగిపోతుందన్నారు.. చదువుకున్న చదువు లేని యువత 33% ఉపాధి లేక నిరాశలో ఉన్నారని తెలిపారు కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో 10 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఒక్క రైల్వేలోనే ఆరు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఆర్మీలో లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. బ్యాంకుల విలీనం వల్ల ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో రిక్రూట్మెంట్ పూర్తిగా సన్నగిల్లిందని తెలిపారు మానవ శక్తి ఉపయోగించుకోకుండా కృత్రిమ ఆధారపడి కార్పొరేట్ల కు లాభాలు పెంచి పోషించేలా ప్రభుత్వాల వైఖరి ఉందని మండిపడ్డారు జగన్ అధికారంలోకి రాకముందే రెండు లక్షల 40,000 భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని ప్రస్తుతం రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 80,000 కానిస్టేబుల్ లైబ్రరీ పశుసంవర్ధక శాఖ తదితర ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు తక్షణమే వాటన్నిటిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భర్తీ చేయాలని అంతవరకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఇది బిక్ష కాదు హక్కుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డిఎస్ఎఫ్ నాయకులు విక్రమ్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు....

# “జవాన్” నాన్ థియేట్రికల్ పార్ట్ నర్స్ ఇవే!




బాలీవుడ్ బాద్షా, కింగ్ ఖాన్ షారుఖ్ ఖాన్ ప్రధాన పాత్రలో, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వం లో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ జవాన్ నేడు థియేటర్ల లో గ్రాండ్ గా రిలీజ్ అయ్యింది. రిలీజ్ కి ముందు మంచి హైప్ ను సొంతం చేసుకున్న ఈ చిత్రం ఓపెనింగ్స్ ను భారీగా రాబట్టనుంది. ఈ చిత్రం డిజిటల్ మరియు శాటిలైట్ పార్ట్ నర్ లను ఫిక్స్ చేసుకుంది. ఈ చిత్రం యొక్క డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటిటి ఛానెల్ అయిన నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. ప్రముఖ టీవీ ఛానల్ అయిన జీ తెలుగు సినిమా కి సంబందించిన శాటిలైట్ హక్కులను దక్కించుకుంది. రాక్ స్టార్ అనిరుద్ రవి చందర్ సంగీతం అందించిన ఈ చిత్రంలో విజయ్ సేతుపతి, నయనతార, ప్రియమణి కీలక పాత్రల్లో నటించారు. దీపికా పదుకునే గెస్ట్ రోల్ లో నటించింది. ఈ చిత్రం డే 1 భారీగా వసూళ్లు రాబట్టే అవకాశాలు ఉన్నాయి.

# జవాన్ తో శెట్టి పొలిశెట్టి రావడం కరెక్టేనా?




నేడు బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ నటించిన జవాన్, అనుష్క మరియు నవీన్ పొలిశెట్టి నటించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా లు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. జవాన్ సినిమా పాన్ ఇండియా రేంజ్ లో భారీ అంచనాల నడుమ విడుదల అయింది. ఇక శెట్టి పొలిశెట్టి సినిమా తెలుగు రాష్ట్రాల్లో మంచి బజ్ ను క్రియేట్ చేయడం లో సక్సెస్ అయింది. గత వారం ఖుషి సినిమా విడుదల అయిన నేపథ్యం లో ఈ వారం సినిమాలపై ప్రేక్షకుల్లో అమితాశక్తి నెలకొంది. అయితే జవాన్ మరియు మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా లు ఒకే రోజు రావడం తో ఇతర ప్రాంతాలతో పోల్చితే తెలుగు బాక్సాఫీస్ వద్ద ప్రభావం ఉంటుందని చాలా మంది అభిప్రాయం వ్యక్తం చేశారు. నిన్న మొన్నటి వరకు విడుదల విషయంలో కొందరు కామెంట్స్ చేస్తూ వచ్చారు. బద్దలు కొట్టి మరీ వెళ్తానంటూ..! ఎవరేమి అనుకున్నా.. ఎన్ని అన్నా కూడా రెండు సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్దకు వచ్చేశాయి. రెండు సినిమాలకు కూడా ఆయా హీరోల, హీరోయిన్స్ అభిమానులు థియేటర్ల ముందు క్యూ కట్టారు. జవాన్ సినిమా కు దేశవ్యాప్తంగా కాకుండా విదేశాలలో కూడా భారీ ఎత్తున అడ్వాన్స్ బుకింగ్ నమోదు అయింది. ఇక మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా విషయంలో కూడా అదే జరిగింది. తెలుగు రాష్ట్రాల్లో జవాన్ కి మంచి ఓపెనింగ్ దక్కింది. మరో వైపు అనుష్క సినిమాకు కూడా భారీ ఓపెనింగ్స్ నమోదు అయ్యే విధంగా అడ్వాన్సింగ్ బుకింగ్ నమోదు అయింది. ఈ రెండు సినిమాలు ఒకే రోజు రావడం కరెక్ట్ కాదు అంటూ వ్యాఖ్యలు చేసిన వారికి ఓపెనింగ్ విషయం లో ఎలాంటి ఇబ్బంది లేకుండా రెండు సినిమాలు కూడా మంచి వసూళ్లు రాబడుతున్నాయి. ఇక లాంక్ రన్ లో ఏ సినిమా పై చేయి సాధిస్తుందో చూడాలి.

# శ్రీలీల జోరుకు ఇదే నిదర్శనం




టాలీవుడ్ లో దాదాపు అందరు హీరోయిన్లకు ప్రస్తుతం యంగ్ హీరోయిన్ శ్రీలలను చూస్తే ఈర్శ్య కలుగక మానదు. ఎందుకంటే, ఏ హీరోయిన్ కీ దక్కని అదృష్టం శ్రీలీలకు దక్కింది. వరసగా ఆఫర్లు ఆమెకు క్యూ కడుతున్నాయి. స్టార్ హీరో, యంగ్ హీరో అనే తేడా లేకుండా అందరి పక్కన ఛాన్స్ కొట్టేసింది. ఆవె ఎంపికైన సినిమాలన్నింటిలోనూ వరసగా నటిస్తూ బిజీ బిజీగా గడుపుతోంది. వాటిలో కొన్ని షూటింగ్స్ పూర్తి కాగా, అవి విడుదలకు రెడీ అవుతున్నాయి. అయితే, విడుదలకు రెడీ గా ఉన్న చాలా సినిమాల్లో శ్రీలీల హీరోయిన్ గా నటించింది. చాలా మంది హీరోలు తమ సినిమాలను పెద్ద పండగల సమయంలో విడుదల చేయాలని అనుకుంటూ ఉంటారు. ఆ సమయంలో విడుదల చేసి, మూవీకి పాజిటివ్ టాక్ వస్తే, కాసుల వర్షం కురవడం ఖాయం అని నమ్ముతుంటారు. పెద్ద హీరోల సినిమాలు దాదాపు పండలకే విడుదల అవుతాయి. ఇప్పుడు ఐదుగురు హీరోలు ఐదు పెద్ద పండలను టార్గెట్ చేశారు. ఇప్పుడు ఐదు పండగలకు విడుదలయ్యే సినిమాల్లో హీరోలు మారినా, హీరోయిన్ మాత్రం శ్రీలీల కామన్. ఇలాంటి అరుదైన ఫీట్ ఏ హీరోయిన్ కి దక్కలేదేమో. ముందు వినాయక చవితి పండగకు స్కంద మూవీ విడుదల అవుతోంది. రామ్ హీరో కాగా, శ్రీలల హీరోయిన్. ఈ సినిమా బోయపాటి దర్శకత్వం వహిస్తున్నారు. బద్దలు కొట్టి మరీ వెళ్తానంటూ..! ఇక, ఆ తర్వాతి పండగ దసరా. ఈ పండగకు భగవంత్ కేసరి విడుదల అవుతుంది. ఈ మూవీ లో బాలకృష్ణ హీరోగా చేస్తున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. అయితే, ఈ మూవీలో శ్రీలల కీలక పాత్ర పోషిస్తుంది. ఆవె పాత్ర ఆధారంగానే సినిమా ఉంటుందని తెలుస్తోంది. కాజల్ మరో హీరోయిన్. ఆ తర్వాతి పండగ దీపావళి. ఈ పండగకు యంగ్ హీరో, మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా ఆది కేశవ మూవీ విడుదల అవుతుంది. ఈ మూవీలోనూ హీరోయిన్ శ్రీలీలే కావడం విశేషం. ఇక, ఆతర్వాత క్రిస్మస్ పండగ రానుంది. ఆ సమయంలో నితిన్ ఎక్స్ ట్రాడ్నరీ మూవీ విడుదల అవుతుంది. ఈ మూవీలో నితిన్ సరసన శ్రీలీల నటిస్తోంది. ఆ తర్వాత తెలుగువారి అతి పెద్ద పండగ సంక్రాంతి. ఈ పండగకు ఫ్యాన్స్ ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న గుంటూరు కారం విడుదల కానుంది. ఈ మూవీలో మహేష్ సరసన కూడా శ్రీలీల నటిస్తోంది. పూజ హెగ్డే చేయాల్సిన రోల్, శ్రీలీలకు దక్కింది. ఈ కారణం చేతనే ఈ మూవీ ఆలస్యమౌతూ వచ్చింది.

# రజనీకాంత్ నెక్ట్స్ లో ఈ టాలీవుడ్ హీరో




సూపర్‌స్టార్ రజనీకాంత్ జైలర్ చారిత్రాత్మక విజయం తర్వాత, అందరి దృష్టి ప్రముఖ నటుడి 170వ చిత్రంపై ఉంది. జై భీం దర్శకుడు టిజె జ్ఞానవేల్ దర్శకత్వం వహించనున్న ఈ ఇంకా పేరు పెట్టని ఈ చిత్రం వినాయక చవితి పండుగ సందర్భంగా సెప్టెంబర్ 19 నుండి సెట్స్ పైకి వెళ్లనుంది. ఈ సినిమాలో రజనీ ముస్లిం పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. తలైవర్ 170లో శర్వానంద్ లేదా నాని కీలక పాత్ర పోషిస్తారనే ఊహాగానాలు మొన్నటి వరకు వినిపించాయి. అయితే, తాజా అప్డేట్‌లు శర్వా లేదా నాని కాదు, రానా దగ్గుబాటి ఈ అత్యంత ఎదురుచూస్తున్న బిగ్గీలో రజనీకాంత్‌తో స్క్రీన్‌ను పంచుకునే అవకాశాన్ని పొందారు. అయితే ఈ సినిమాలో రానా పాత్రకు సంబంధించిన వివరాలు గోప్యంగా ఉంచారు. తలైవర్ 170లో మలయాళ స్టార్ ఫహద్ ఫాసిల్ మరియు మంజు వారియర్ కూడా ముఖ్యమైన పాత్రల్లో కనిపించనున్నారు. లైకా ప్రొడక్షన్స్ ఈ ప్రాజెక్ట్‌ని బ్యాంక్రోల్ చేస్తోంది. అనిరుధ్ రవిచందర్ సౌండ్‌ట్రాక్ కంపోజ్ చేయనున్నారు. మరిన్ని వివరాలు రానున్న రోజుల్లో వెల్లడి కానున్నాయి.

# డిజిటల్ ప్రీమియర్ కి రెడీ అయిన “రామబాణం”



టాలీవుడ్ హీరో గోపీచంద్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ శ్రీవాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్టైనర్ రామబాణం. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వ ప్రసాద్ మరియు వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం థియేటర్ల లో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేకపోయింది. బాక్సాఫీస్ వద్ద అంతగా రాణించలేదు. అయితే ఈ చిత్రం డిజిటల్ ప్రీమియర్ కి రెడీ అయిపోయింది. ఈ చిత్రం సెప్టెంబర్ 14, 2023 న ప్రముఖ ఓటిటి ప్లాట్ ఫారం అయిన నెట్ ఫ్లిక్స్ లో డిజిటల్ ప్రీమియర్ గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. డింపుల్ హాయాతి లేడీ లీడ్ రోల్ లో నటించిన ఈ చిత్రం లో జగపతి బాబు కీలక పాత్రలో నటించారు. మిక్కీ జే మేయర్ సంగీతం అందించిన ఈ చిత్రం డిజిటల్ ప్రీమియర్ గా ఎలాంటి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంటుందో చూడాలి.

# చంద్రముఖి ముందు జాగ్రత్తతో అనుమానాలు..!




సూపర్ స్టార్ రజినీకాంత్ నటించి చంద్రముఖి హర్రర్ సినిమాల్లో ఒక బెంచ్ మార్క్ ను క్రియేట్ చేసింది. దెయ్య సినిమాల్లో చంద్రముఖి చాలా స్పెషల్ గా నిలిచింది. అలాంటి చంద్రముఖి కి పార్ట్ 2 రాబోతుంది. రజినీకాంత్ లేకుండానే చంద్రముఖి గా నటించిన జ్యోతిక లేకుండానే పార్ట్ 2 ను దర్శకుడు వాసు రూపొందించాడు. చంద్రముఖి సినిమా సౌత్‌తో పాటు నార్త్ లో కూడా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అందుకు చంద్రముఖి 2 ను పాన్ ఇండియా రేంజ్ లో విడుదల చేస్తారని ప్రతి ఒక్కరు భావించారు. పైగా కంగనా రనౌత్ నటించడం వల్ల హిందీలో భారీ ఎత్తున విడుదల చేయాలని భావించారు. హిందీ డిస్ట్రిబ్యూషన్ రైట్స్ కి సంబంధించిన చర్చలు కూడా జరిగాయి. ఏం జరిగిందో ఏమో కానీ హిందీ వర్షన్ ను విడుదల చేయబోవడం లేదని మేకర్స్ ప్రకటించారు. హిందీ వర్షన్ ను డైరెక్ట్ గా ఓటీటీ ద్వారా ఆ తర్వాత శాటిలైట్ ద్వారా విడుదల చేయబోతున్నారు. తన అభిమానులు చంద్రముఖి 2 సినిమా ను ఓటీటీ లో చూసి ఎంజాయ్ చేయాలి అన్నట్లుగా హిందీ ప్రేక్షకులను ఉద్దేశించి కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అవుతున్నాయి. ఇంతకు చంద్రముఖి 2 సినిమా ను హిందీ లో విడుదల చేయక పోవడంకు కారణం అక్కడ సక్సెస్ పై అనుమానాలు ఉండటవే అన్నట్లుగా కొందరు కామెంట్స్ చేస్తున్నారు. హిందీ వర్షన్ పై అనుమానాలు ఉండటంతో ఇక్కడ చంద్రముఖి 2 పరిస్థితి ఎలా ఉంటుందో అనే అనుమానాలను కొందరు వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో పాన్ ఇండియా రేంజ్ లో సినిమా లు విడుదల అయ్యి అక్కడ ఇక్కడ మంచి వసూళ్లు నమోదు చేస్తున్నాయి. ఇలాంటి సమయంలో కంగనా వంటి లేడీ సూపర్ స్టార్ నటించిన సినిమాను అక్కడ విడుదల చేయక పోవడం విడ్డూరంగా ఉందని.. చిత్ర యూనిట్ సభ్యులు ప్రేక్షకుల్లో సినిమా పై ఉన్న నమ్మకంత సన్నగిల్లేలా చేస్తున్నారు అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఆంధ్రా & తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఉన్న మండలాలలో పొలిటికల్ లీడర్స్, ప్రామినెంట్ లీడర్స్ మరియు ఎన్జీవోస్‌ల నుండి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల మీద ఒక 3 నిమిషాల నిడివిగల బైట్ తీసుకుని పంపించగల సత్తాఉండి, స్వంత ద్విచక్ర వాహనం, హెచ్.డి. క్వాలిటీ ఉన్న స్మార్ట్ ఫోన్ కలిగిన అభ్యర్థులు కావలెను.

వేతనం : 15,000/- P.M. + TA DA Actual

Forward applications through WhatsApp to the following no

AP Contact
9441503772, 9000621111

TS Contact
9154958315,8886022523



మాస్టర్ కీ TV ఛానల్
Sneha TV NEWS IS RIGHT

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com.
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.